ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 17 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 150 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



### నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ

# వైద్య సేవలు బంద్

## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటన




న్యూఢిల్లీ,ఆగస్ట్16: కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకేసులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు.కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

### రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో

# ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

**అరగంట పాటు వివిధ అంశాలపై చర్చ**

**ఫోర్త్ సిటీ ఏర్పాటుపై సుదీర్ఘ చర్చ**

**పెట్టుబడులు పెట్టేందుకు ఫాక్స్‌కాన్ సానుకూలత**



**న్యూఢిల్లీ,ఆగస్ట్16:**

సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కిడికి వెళ్లినా తెలంగాణకు పెట్టుబడులు రప్పించడమే లక్ష్యం గా అడుగులు వేస్తున్నారు. ఈ విషయంలో ఆయన సక్సెస్ అవుతున్నారు కూడా. రెండు రోజుల పర్యటన లో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌తో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు భేటీ అయ్యారు. దాదాపు అరగంట పాటు వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతోనూసమావేశమయ్యారాయన. తెలంగాణలో నాలుగో సిటీని ఏర్పాటు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి.



### జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో

# అసెంబ్లీ ఎన్నికలు

**సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ ఎన్నికలు**

**అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు.. అక్టోబర్4న ఫలితాలు**

**మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు**

**ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ**



**న్యూఢిల్లీ,ఆగస్ట్16:**

జమ్ము-కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని

# రుణమాఫీ మొత్తం బోగస్

**అడ్డమైన ఆంక్షలు.. అర్థంలేని షరతులు**

**అన్నదాతలను సిఎం నిండాముంచారు**

**రుణమాఫీ పేరిట సీఎం మోసానికి తెరలేపారు**

**రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం**



**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**

రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు

### ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం

# విజయవంతం



శ్రీహరికోట,ఆగస్ట్16:

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది.

# ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్

## ప్రమాణం చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు శాసనమండలిలో అడుగుపెట్టారు. ఈ మేరకు ఇద్దరితో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణం చేయించారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా



## మంకీఫాక్స్ అంటువ్యాధి

**మంకీఫాక్స్‌ను గ్లోబల్ ఎమర్జెన్సీగా ఆరోగ్య సంస్థ ప్రకటన**

**ఆఫ్రికా దేశంలో 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదు**

**హైదరాబాద్‌లోనూ అప్రమత్తమైన అధికారులు**

### 'జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే

# ఉద్యోగాలు భర్తీ

**టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు షెడ్యూల్ ప్రకారంగానే భర్తీ చేస్తామని, ఇందులో ఎలాంటి మార్పు లేదనీ టీజీపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం మహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం (ఆగస్టు 15) స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమిషన్ కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమిషన్‌లో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ.. జాబ్ క్యాలెండర్ ప్రకారం గానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు. అందులో పేర్కొన్న విధంగా గడువులోగా పనులు పూర్తిచేయాలని, ఈ మేరకు

# రుణమాఫీ మొత్తం బోగస్

అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు.రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కేటీఆర్.. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని%‘% అలా నేను కూడా స్టోరీలు చెప్పగలనని అన్నారు. ‘ రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అయితడని.. మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా.. ఈయనే అయితడేమో మరి’ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ట్రంప్ సరిపోతలేదని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో అని వెటకారంగా అన్నారు. మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవరని ప్రశ్నించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కూడా కేటీఆర్ స్పందించారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా మాట్లాడుతూ ఒక్క మాట అన్నానని.. అందుకే క్షమించాలని సోదరీమణులను అడిగానని చెప్పారు. తాను ముందుకొచ్చి ఆ మాట మాట్లాడానని తెలిపారు. సబితక్క, సునీతక్క, కోవా లక్ష్మక్క గురించి పనికిమాలిన మాటలు మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పే ఇంగితం గానీ, సంస్కారం గానీ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. సంస్కారం ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.సంపూర్ రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ప్రశ్నించారు. వంద శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై మీరు చెప్పిన మాటల్లో నిజం ఒక్క శాతం నిజం ఉన్నా సరే.. సెక్యూరిటీ లేకుండా నీ కొడంగల్ నియోజకవర్గానికి రావాలని సవాలు విసిరారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాలు వదిలేసి.. ఇంట్లోనే కూర్చుంటానని స్పష్టం చేశారు. రుణమాఫీ జరిగిందని నువ్వు చెప్పింది నిజమైతే కొడంగల్‌లో ఏ ఒక్క గ్రామంలో అయినా చర్చ పెడదామని కేటీఆర్ సవాలు విసిరారు. కొడంగల్‌లో మాత్రమే కాదని.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో చాలా ఊర్లు తిరిగి.. ఈ పచ్చి మోసాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాలును స్వీకరించాలని అన్నారు. కొడంగల్‌లో కాకుంటే ఉమ్మడి పాలమూరులోని ఏ నియోజకవర్గంలో అయినా చర్చకు రెడీనా అని తెలిపారు. నీ సొంతూరు కొండరెడ్డిపాలెంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేయాలని సవాలు విసిరారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా వంద శాతం చేశామని చెప్పుకోవడం సంపూర్ణంగా దిగజారడమే అని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆందోళనలో ఉంటే.. సంబరాలు చేసుకుంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పచ్చి మోసం, దగా అని పునరుద్ఘాటించారు. రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి మీద చీటింగ్ కేసు పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతమైనట్లు ఉంది.. అదే రేవంత్ అమెరికా టూర్ ఆ స్థాయిలో వర్కవుట్ అయినట్టు లేదు.. దీంతో ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని అన్నారు. పైగా రేవంత్ రెడ్డి లేని టైమ్‌లో తిరుపతి రెడ్డి ప్రచారం కూడా బాగానే జరిగిందని చెప్పారు. కుటుంబంలో మిగతా సభ్యులు దూసుకెళ్తున్నారనే బాధనా? తాను లేనప్పుడు భట్టి చాలా తిరిగారని భయమో? అధిష్ఠానం ఏదైనా అదిలిస్తుందేమోనని భయమో తెలియదు గానీ.. మొత్తానికి ఆ ఫ్రస్టేషన్‌లో రంకెలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారతదేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. రేవంత్‌కు సంబంధించిన అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో ఆయనలో అసహనం, ఫ్రస్టేషన్ పెరిగిపోయిందని విమర్శించారు. దీంతో తిట్లు, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. లాగులో తొండలను తోలుతా, చెట్టుకు కట్టేస్తా, చంపేస్తా, నరికేస్తా, ఏట్ల దుంకు, గుడ్లతో గోలీలు ఆడుతా అనే మాటలు మానేయాలని రేవంత్‌కు సూచించారు. నువ్వు కాదు.. సెక్యూరిటీ లేకుండా వెళ్తే రైతులే నిన్ను ఫుట్‌బాల్ ఆడతారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ జరిగింది హరీశ్‌రావు అర్జెంట్‌గా రాజీనామా చెయ్యి అని చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని అన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందో చెప్పించాలని సవాలు విసిరారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

## రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌తో
# ఫాక్స్‌కాన్ ఛైర్మన్ భేటీ

ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబా ద్, సైబరాబాద్ ఉండగా, ముచెర్లలో నాలుగో సిటీకి ప్లాన్ చేస్తున్నారు. అక్కడ స్పోర్ట్స్ మాత్రమే కాకుండా ఐటీ, హెల్త్ విభాగాలను రప్పించేందుకు ప్రణాళికలు రచించారు. అమెరికా, కొరియా టూర్‌లో కొత్త సిటీ గురించి రేవంత్ టీమ్ చెప్పడం, తాను పర్యటనకు వస్తామన్నారు అక్కడి వ్యాపారవేత్తలు.రెండురోజుల టూర్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ క్రమంలో ఆయనతో ఫాక్స్‌కాన్ ఛైర్మన్ మిస్టర్ యంగ్ లియు సమావేశమయ్యారు. ఫోర్త్ సిటీ ఏర్పాటు గురించి ఆయనకు వివరించారు. ఈ విషయంలో మీ విజన్ అద్భుతంగా ఉందన్నారు యంగ్. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సానుకూలత వ్యక్తంచేశారు. ఇండస్ట్రీస్, సర్వీస్ సెక్టార్ల విస్తరణకు అపారమైన అవకాశాలు ఉండడంతో త్వరలో హైదరాబాద్‌ను సందర్శిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశం తర్వాత ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లియు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఇరువురు మధ్య పెట్టుబడుల అంశం ప్రస్తావనకు వచ్చింది. దీనిపై రాహుల్ ట్వీట్ చేశారు. యంగ్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందని, సాంకేతిక ఆవిష్కరణలపై తాము చర్చలు జరిపామన్నారు. ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టింది. 1200 కోట్ల రూపాయలతో రంగారెడ్డి జిల్లా కొంగర కొలాన్‌లో ప్లాంట్ నెలకొల్పింది. ప్లాంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మరో నెల లేదా రెండు నెలల్లో ఎలక్ట్రానిక్స్ పరికరాల ఉత్పత్తులను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. దీనిద్వారా తొలి ఏడాదిలో 25వేల మంది ఉపాధి అవకాశాలు వస్తాయని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

సీఎం రేవంత్‌తో అభిషేక్ మనుసింఘ్వీ భేటీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి. ఇరువురు మధ్య దాదాపు పావుగంట సేపు మాట్లాడినట్టు తెలుస్తోంది. వివిధ అంశాలపై చర్చించినట్టు తెలుస్తోంది. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్విని కాంగ్రెస్ హైకమాండ్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ నుంచి ఒక సీటు ఉంది.గతంలో బీఆర్ఎస్‌లోవున్న కె కేశవరావు ఆ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్‌కి వచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో రాజ్యసభ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. కేకే ప్లేస్‌లో అభిషేక్ మనుసింఘ్వీకి పెద్దల సభకు పంపించాలని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించింది. ఆయనకు టికెట్ ఓకే చేసింది కూడా. సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారు అభిషేక్ మనుసింఘ్వీ. 2001 నుంచి పార్టీ అధికార ప్రతినిధిగా పని చేస్తున్నారు. రెండుసార్లు పెద్దల సభకు ఎన్నికయ్యారు. అయితే ఈ ఏడాది మొదట్లో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఆయన అనుభవాన్ని గుర్తించిన కాంగ్రెస్ పెద్దలు, మనుసింఘ్వీని రాజ్యసభకు పంపాలని నిర్ణయించు కుంది. ఈనెల 21న రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగనుంది. 27న నామినేషన్ ఉప సంహరణ ప్రక్రియకు గడువు ఉంది. సెప్టెంబర్ మూడున పోలింగ్ జరగనుంది.. అదే రోజు ఫలితాలు వెల్లడికానున్నాయి.

# నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్య సేవలు బంద్

అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది. ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యపై పశ్చిమ బెంగాల్ అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళా స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల అర్ధరాత్రి మహిళలు నిరసన తెలిపారు. ఆందోళనకారులుగా చెప్పుకుంటున్న దాదాపు 40 మంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి %=+% కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. ఆందోళనకారులు ఆస్పత్రి ఆవరణలోకి చేరుకుని అత్యవసర విభాగం, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు.

## జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో
# అసెంబ్లీ ఎన్నికలు

90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కోడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి.జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు.జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం అయ్యారు. ఎంపీ అయిన తర్వాత నాయబ్ సింగ్ సైనీ ఇక్కడ సీఎంగా ఉన్నారు. మరోవైపు మహారాష్ట్రలో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడి 288 స్థానాలకు ఎప్పుడు ఓటింగ్ జరగనుందో తర్వాత తెలుస్తుంది. ఇక్కడ బీజేపీ-శివసేన (షిండే వర్గం) ప్రభుత్వం ఉంది. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ జేఎంఎం-కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

# ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %యూూఎం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

## ‘జాబ్ క్యాలెండర్ ప్రకారంగానే
# ఉద్యోగాలు భర్తీ

అవసరమైన నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. ఈ మేరకు ఉద్యోగాల భర్తీ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఉద్యోగ నియామకాల నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2024-25 విద్యా సంవత్సరానికి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. మొత్తం 20 రకాల ఉద్యోగాలకు సంబంధించి రిక్రూట్‌మెంట్ వివరాలను ఇందులో పొందుపరిచింది. జాబ్ క్యాలెండర్‌లో నోటిఫికేషన్ విడుదల చేసే నెలతోపాటు, నియామక పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలు, పరీక్ష నిర్వహించే బోర్డు, తేదీలు, ఉద్యోగ అర్హతలు.. వంటి తదితర వివరాలను పొందుపరిచారు. తాజా జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరగనున్నాయి. టీజీపీఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు నవంబర్ 17 నుంచి 18 వరకు జరుగుతాయి. ఏడాదికి రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహిస్తామని ఇప్పటికే రాష్ట్ర సర్కార్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. అ ప్రకారంగా జాబ్ క్యాలెండర్‌లో కూడా వివరాలను పొందుపరిచారు. 2025 సంవత్సారానికి తొలి విడత టెట్ పరీక్ష జనవరిలో ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ అక్టోబర్ 2024లో విడుదల చేస్తారు. ఇక రెండో విడత టెట్ పరీక్ష జూన్ 2025లో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 2024 నెలలో విడుదల చేస్తారు. ఇక టీజీపీఎస్సీ గ్రూప్ %×%కు కూడా అక్టోబర్ 2024 మరో కొత్త నోటిఫికేషన్ ఇచ్చేందుకు కమిషన్ నిర్ణయించింది. ప్రిలిమ్స్ పరీక్ష ఫిబ్రవరి 2025లో ఉంటుంది. టీజీపీఎస్సీ గ్రూప్ %×%-మెయిన్స్ అక్టోబర్ 2025లో నిర్వహిస్తారు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

## పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగడతో జలమయం

**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. సికింద్రాబాద్, బేగంపేట్, మారేడుపల్లి, కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ కాలనీ, బాచుపల్లి, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, మియాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, కోఠి, లక్డీకాపూల్, ఎల్బీనగర్, హయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. డ్రైనేజీలు పొంగడంతో రహదారులపైకి నీరు చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదరాబాద్ వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జీహెచ్‌ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. సాయం కోసం 040 21111111కు ఫోన్ చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. వర్షం కారణంగా నగరవ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య నెలకొంది. లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్‌పేట, ఖాజాగూడ కూడలి, మల్కంచెరువు, బయోడైవర్సిటీ కూడలి, ఐకియా కూడలి, గచ్చిబౌలిలోని ప్రధాన రహదారులపై వాహనాలు బారులు తీరాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో  అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ప్రజలు అత్యవసరమైతేతప్పా బయటకి రావద్దని.. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కూకట్‌పల్లి, మూసాపేట్, కేపీహెచ్‌బీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లోభారీ వర్షం కురుస్తోందని, పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మిడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచిస్తున్నారు. నగరం పశ్చిమం వైపున ఉన్న గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్‌ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం కూడా వర్షాలు దంచికొట్టాయి.వానలతో చాదర్ ఘాట్, మలక్ పేటలలో వరద నీరు నిలిచింది. చాదర్ ఘాట్ నుంచి మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐటీ కారిడర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ స్తంభించిందని పోలీసులు తెలిపారు. రాత్రి వరకు నిరంతరాయంగా వర్షం కురుస్తుందని.. నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు.భాగ్యనగరానికి రెడ్ అలర్ట్ జారీ చేయడంతో పరిస్థితులను నిరంతరం మానిటర్ చేసేందుకు జీహెచ్‌ఎంసీ విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అత్యవసరమైతేనే బయటకు రావాలంటూ అధికారులు హెచ్చరించారు.

# మంకీఫాక్స్ అంటువ్యాధి

న్యూఢిల్లీ,ఆగస్ట్16:  కరోనా కంటే మంకీఫాక్స్ డేంజర్,ఇది అంటువ్యాధి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ ఎమర్జెన్సీగా ప్రకటన జారీ చేయడంతో హైదరాబాద్ నగరంలో అలర్ట్ ప్రకటించారు. ఆఫ్రికా దేశ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఉన్న నేపథ్యంలో అప్రమత్తత ప్రకటించారు.ఆఫ్రికా దేశంలో ఇప్పటికే 17,500 మంకీ ఫాక్స్ కేసులు నమోదయ్యాయి.ఈ మహమ్మారి వల్ల 460 మంది మరణించారు. ఇది అంటువ్యాధి కావడంతో ఆఫ్రికన్ విద్యార్థులు హైదరాబాద్ నగరంలో ఎక్కువగా ఉన్నందున డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఆఫ్రికాలో మంకీపాక్స్ వైరస్ కేసులు పెరుగుతుండటంతో ఆఫ్రికన్ యూనియన్ హెల్త్ వాచ్‌డాగ్ ప్రజారోగ్యశాఖ అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.ఈ వైరస్ వ్యాప్తి పలు ఆఫ్రికన్ దేశాల్లో, డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వ్యాపిస్తుంది.మంకీపాక్స్‌ను కాంటినెంటల్ సెక్యూరిటీ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటిస్తున్నామని ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అధిపతి జీన్ కసేయా చెప్పారు.-ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి వచ్చి ఉన్నందున, ఈ అంటు వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఉన్నత విద్య అభ్యసించే ఆఫ్రికన్ విద్యార్థులకు హైదరాబాద్ ప్రముఖ గమ్యస్థానంగా ఉంది.డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరికతో హైదరాబాద్ వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. దీంతో ఆఫ్రికన్ విద్యార్థులపై వైద్యులు దృష్టి సారించారు. ఆఫ్రికాలో 2022వ సంవత్సరంలో మంకీఫాక్స్ వ్యాధిని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గుర్తించింది.ఈ వైరస్ మశూచి వంటి లక్షణాలతో కూడిన వైరల్ జూనోటిక్ వ్యాధి అని తేలింది. ఈ వైరస్ మంకీపాక్స్ వైరస్ వల్ల సంభవిస్తుంది.ఈ వ్యాధిని మొదటిసారిగా 1958వసంవత్సరంలో కోతుల్లో కనుగొన్నారు. మొదటి మానవ కేసు 1970వ సంవత్సరంలో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో వెలుగుచూసింది. 2003వ సంవత్సరంలో ఆఫ్రికా వెలుపల మొట్టమొదటి మంకీపాక్స్ వ్యాప్తి అమెరికాలో వెలుగుచూసింది. మంకీఫాక్స్ వైరస్ గాలి ద్వారా సంక్రమించే కోవిడ్‌లా కాదు.ఈ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం, లైంగిక సంపర్కం లేదా గాయాలతో సన్నిహిత సంబంధం ద్వారా మాత్రమే వ్యాధి సోకుతుంది. మంకీఫాక్స్ లక్షణాలు:మంకీఫాక్స్ వైరస్ లక్షణాలు శోషరస గ్రంథుల వాపు, జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్ర బలహీనతలుంటాయి. జ్వరం వచ్చిన 1-3 రోజులకు చర్మంపై దద్దుర్లు మొదలవుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గురువారం మంకీపాక్స్‌ను అంతర్జాతీయ పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడంతో, ప్రజలు ఈ వైరస్ ప్రమాద కారకాలు,ఎక్స్‌పోజర్‌ను తగ్గించే చర్యల గురించి తెలుసుకోవాల్సి ఉందని డాక్టర్లు చెబుతున్నారు.ఆఫ్రికా దేశం నుంచి హైదరాబాద్ కు విద్యార్థులు వచ్చినందున,మంకీఫాక్స్ వైరల్ ఇన్‌ఫెక్షన్ గురించి సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ నగరానికి చెందిన ఆశ్రిత ఆసుపత్రి డాక్టర్ రామ్మోహన్ రావు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఆఫ్రికా విద్యార్థుల వల్ల మంకీఫాక్స్ వైరస్ ప్రబలినట్లు ఎలాంటి కేసులు రాలేదని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు ‘ఫెడరల్ తెలంగాణ’కు చెప్పారు. ఈ వైరస్ గురించి హైదరాబాద్ లో ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని డాక్టర్ రాజారావు కోరారు. ఆఫ్రికన్ దేశాలకు చెందిన మంకీఫాక్స్ రోగుల ప్రయాణ చరిత్రను తప్పనిసరిగా ట్రాక్ చేయాలి.మంకీపాక్స్ వైరస్ సోకిన వ్యక్తులతో ప్రత్యక్ష పరిచయం ద్వారా వ్యాపిస్తుంది. గత 21 రోజుల్లో ఆఫ్రికా నుంచి హైదరాబాద్ వచ్చిన వారి ప్రయాణ చరిత్రను పరిశీలించాల్సి ఉంది.శరీరంపై తీవ్రమైన దద్దుర్లు ఉంటే,వారు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి.

## ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన
# కోదండరాం, అమీర్ అలీఖాన్

వారికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ సి.మహేష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన తర్వా త కోదండరామ్ మాట్లాడారు. తాను ఎమ్మెల్సీగా నియామకం కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ పదవిని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నేను ఎప్పుడూ ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పనిచేస్తానని ప్రకటించారు. ఈ పదవి చాలామంది బలిదానాలు చేయడంతో వచ్చిందని, వాళ్లను ఎప్పటికీ మరవమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వీరిద్దరిని గతంలోనే నామినేట్ చేయగా.. ఈ విషయంపై బీఆర్ఎస్ హైకోర్టుకు వెళ్లింది. నియామక గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ విషయంపై ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీగా నియామించాలంటూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ రద్దు చేసిన సంగతి తెలిసిందే.

# పెద్దపల్లి-కునారం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగదన పూర్తి చేయాలి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**
**-జిల్లా కలెక్టర్ శ్రీహర్షతో కలిసి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే**

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 16 అక్షరం న్యూస్**

పెద్దపల్లి కునారం ప్రధాన రహదారిపై గల దక్షిణ మధ్య రైల్వే లైన్ పై నిర్మిస్తున్న ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరితగతన పూర్తి అయ్యే విధగాఅధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు.నిర్మాణంలో ఉన్న పెద్దపల్లి – కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో మరియు సంబంధిత అధికారులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శుక్రవారం పరిశీలించారు.పెద్దపల్లి – కునారం రైల్వే బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో, ఆర్డీవో, తహసీల్దార్, సంబంధిత కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని అధికారులకు పెద్దపల్లి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారుపెద్దపల్లి – కూనారం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు జాప్యం జరుగుతుందని సంబంధిత అధికారు లు శ్రద్ధ తీసుకొని సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.పెద్దపల్లి కూనారం బ్రిడ్జి పూర్తయితే జమ్మికుంట, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, ముత్తారం మండలాలకు ప్రధాన రహదారిగా మారుతుందని, నిత్యం ప్రజలు పెద్దపల్లి వస్తు వెళ్తుంటారని రైల్వే గేటు వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వారు కోరారు.సంబంధిత కాంట్రాక్టర్ నిధులు లేక బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం జరుగుతుందని తమ దృష్టికి తీసుకు వచ్చారని దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జ్ పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే దానికి సంబంధించిన భూ సేకరణ గురించి జిల్లా కలెక్టర్ తో బ్రిడ్జ్ నిర్మాణ స్థలంలోనే మాట్లాడి త్వరగా కార్యాచరణ చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని, శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి



వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధికారులు, పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య, పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, ఆర్ %డ% బి ఈ.ఈ భావ్ సింగ్, సంబంధిత అధికారులు మరియు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లా అభివృద్ధికి చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-16 అక్షరం న్యూస్**

జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి రామగిరి ఖిల్లా అభివృద్ధి పై రివ్యూ నిర్వహించారు.రామగిరి ఖిల్లా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, రామగిరి ఖిల్లా చరిత్ర, ప్రాముఖ్యత తదితర అంశాల పై కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, పర్యాటకంగా రామగిరి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. రామగిరి ఖిల్లా అభివృద్ధి చేయడం ద్వారా మన జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందని, దీనికి సంబంధించి కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, రామగిరి తహసిల్దార్ రాం చందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచండి...!

**పల్లె వెలుగు బస్సుల సంఖ్యను పెంచండి.**
**మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, అక్టోబర్ - 16 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టడం వల్ల బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు సామాన్య ప్రజానీకందూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, పురుషులు సంఖ్య పెరగడం వల్ల బస్సులలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిమితికి మించి ప్రయాణికులను నిబంధనలు ఏవైతే ఉన్నాయో, ఆ నిబంధన బస్సులో కూడా వర్తింపజేయాలని, పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కియకుండా చర్యలు తీసుకొని ఈ జిల్లాలో నూతన బస్సుల సంఖ్యను పెంచే విధంగా ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ప్రయాణం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, గ్రామస్తులు అలువల అంజయ్య, బొడ్డు రాజలింగం, దుద్దేల శంకర వ్వ, నరసవ్వ, కుడుకల మల్లయ్య, చంద్రగిరి సంజీవ్, బోటుకు నరసయ్య, బొజ్జ రాయనర్సు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద యువతి వివాహానికి గ్రామస్తుల చేయూత



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -16(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామం లో నిరుపేద కొమ్మట వినోద రాజయ్య కూతురు బహుశా వివాహం ఈనెల 18వ తేదీన జరుగనున్న సందర్భంగా గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు విద్యాసాగర్ రావు లకు వారి ఆర్థిక పరిస్థితి తెలుపగా వధువుకు పుస్తె మట్టెలు చీర అందచేశారు అదేవిధంగా చిప్పలపల్లి గ్రామానికి చెందిన పురం శ్రీనివాస్ రెడ్డి 50 కేజీల సన్న బియ్యం సిలివేరి స్వామి 50 కేజీల సన్న బియ్యం కు డబ్బులు, గాడిచర్ల కిషన్ తండ్రి రాజ మల్లయ్య 50 కేజీల సన్నబియ్యానికి డబ్బులు తాడేపు ఎల్లం 25 కేజీల సన్నబియానికి డబ్బులు వదువు కుటుంబం కు అందచేశారు నిరుపేద కుటుంబ సభ్యులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమటి రాజమల్లు పి ఎస్ ఎస్ డైరెక్టర్ గడిచర్ల రామచంద్రం, గాడిచర్ల కిషన్ సిలివేరి స్వామి, గాడిచర్ల భరత్కొమ్మటి శ్రీనివాస్, పొన్నాల లింగం, సుద్దాల బాలయ్య మల్లయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉద్యోగి కి పురస్కారం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఆగస్టు 17 (అక్షరం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన 78 వస్వాతం(తదినోత్సవం వేడుకలో పలువురు అధికారులు ఉత్తమ ఉద్యోగి పురస్కారాలను అందజేశారు గంగారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉత్తమ సేవలు అందించన డాక్టర్ ప్రత్యూష ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ చేతులమీదుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్నారు

# 20న పెద్దపల్లిలో బీసీ సదస్సుకు తరలిరావాలి.

**యాదవ మహాసభ జిల్లా అద్యక్షుడు మల్లేశం.**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 16 అక్షరం న్యూస్**

ఈనెల 20న పెద్దపల్లిలో ఎంబి గార్డెన్ లో బీసీ సదస్సు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ తెలిపారు జిల్లా కేంద్రంలో శుక్రవారం సదస్సు కరపత్రాలను విడుదల చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న యాదవులు యాదవ యువత పెద్ద సంఖ్యలో బీసీ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు మనమెంతో మనకంత అనే నినాదంతో దేశంలో రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్రంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు పరిచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే బీసీ సదస్సుకు స్వచ్ఛందంగా యాదవులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శిలారపు పర్వతాలు యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్ బత్తిని లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బంగ్లాదేశులో హిందువులపై దాడులు అమానవీయం

**మతోన్మాదులకు వ్యతిరేకంగా నిరసనగా బిజెపి ర్యాలీ**
**హిందువులపై హింసాత్మక చర్యలు ఆపకపోతే మూల్యం చెల్లించక తప్పదు**
**పెద్దపల్లి పట్టణ బందుకు భారీగా తరలివచ్చిన యువకులు**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు16 అక్షరం న్యూస్**

బంగ్లాదేశులో హిందువులపై జరుగుతున్న హింసాత్మక మారణకాండను ఆపకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు హిందూ సమాజ యువకులు హెచ్చరించారు హిందువులపై జరుగుతున్న అత్యాచారాలను నిరసిస్తూ పెద్దపల్లి పట్టణంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఒక పథకం ప్రకారమే హిందువులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ దాడుల వేనక ఒక రాజకీయ పార్టీకి చెందిన అధినేత హస్తం ఉందనే ఆరోపణలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బంగ్లాదేశ్ హిందువులకు బాసటగా ఉంటామని ఇప్పటికే భారత ప్రభుత్వం ద్వారా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు వివరించారు ర్యాలీ సందర్భంగా వివిధ వర్గాలకు చెందిన వ్యాపార వాణిజ్య విద్యాసంస్థలకు చెందిన వారు పాల్గొన్నారు బంగ్లాదేశ్ ఇస్లామిక్ అతివాదుల దమనకాండతో ఆవేదనకు గురైన యువత ర్యాలీకి తరలివచ్చి సంఘీభావాన్ని తెలిపారు ఈ నిరసన ర్యాలీలో నాయకులు కావేటి రాజగోపాల్ శిలారపు పర్వతాలు తంగెడ రాజేశ్వరరావు మేకల శ్రీనివాస్ పోల్సాని సంపత్ రావు పెండ్యాల కరుణాకర్ పెండ్యాల కుమార్ జంగ చక్రధర్ రెడ్డి మంథని నర్సింగ్ దీపారాం దిలీప్ మంచాల వరప్రసాద్ కమల్ శార్ద మల్లేశం ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ హిందువాహిని నాయకులు వియ్యంకార్ సాయికుమార్ గాదాసి సతీష్ పెంజర్ల రాకేష్ వేల్పుల రమేష్ పిట్టల వినయ్ భాస్కర్ జాపతి రాజేష్ ముంజ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# భారత అభివృద్ధికి బాటలు పడింది వాజ్ పేయి హయాంలోనే



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు16 అక్షరం న్యూస్**

అణుబాంబు ప్రయోగం జరిపి భారతశక్తిని ప్రపంచానికి తెలియజేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి హయాములోనే దేశ ప్రగతికి బాటలు పడ్డాయని బిజెపి నేతలు అన్నారు. వాజ్ పేయి 6వ వర్ధంతి సంధర్భంగా జిల్లాకేంద్రంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశానికి మూడుసార్లు ప్రధాని పీఠాన్ని అధిరోహించిన వాజ్ పేయి సాహసోపేతమైన నిర్ణయాలతో దేశాన్ని బలోపేతం చేయడంలో విజయం సాధించారని పేర్కొన్నారు పాకిస్తాన్ పేరు చెబితే భయపడే కాంగ్రెస్ పార్టీకి కార్గిల్లో కొండల్లో పాకిస్తాన్ సైన్యాన్ని మట్టికరిపించి భారత పతాకాన్ని రెపరెపలాడించి విజయం రుచిని చూపించారని పేర్కొన్న వారు విశ్వవేధికపై భారత రక్షణ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచారని కొనియాడారు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా పల్లెలను పట్టణాలతో అనుసంధానం చేయడంలో సఫలీకృతం అయ్యారని గుర్తు చేశారు భవిష్యత్ తరాల అభివృద్దిని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ఘనత సాధించిన ప్రధానిగా ఆయన ఖ్యాతి గడించారని తెలిపారు ఈకార్యక్రమమంలో బిజెపి నాయకులు పర్శ సమ్మయ్య వెల్లంపల్లి శ్రీనివాస్ జంగ చక్రధర్ రెడ్డి రాజం శ్రీనివాస్ మేరుగు రవీందర్ ముస్త్యాల సంతోష్ రెడపాక క్రిష్ణ పెండ్యాల కుమార్ భూషణవేన శ్రీనివాస్ గౌడ్ శానగొండ సంపత్ చరి ప్రసాద్ రేవెళ్ళి సందీప్ చిట్టంపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రాబోయే వానాకాలం నాటికి పెద్దపల్లి కునారం ఆర్.ఓ.బీ సిద్ధం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**నెల రోజుల్లో పెండింగ్ భూ సేకరణ సమస్య పరిష్కరించాలి**
**పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు-16 అక్షరం న్యూస్**

రాబోయే వానాకాలం నాటికి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని, శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, పెద్దపల్లి తహసిల్దార్ , ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 22న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.**

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు -16 అక్షరం న్యూస్**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లిలో లోని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 22న గురువారం రోజున ప్రభుత్వ ఐటిఐ కేంద్రం, పెద్దపల్లి నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ పెద్దపల్లి లో 20 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఏదైనా డిగ్రీ లేదా ఎంబీఏ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 25 నుంచి 32 ఏళ్లు లోపు ఉండాలని తెలిపారు. ఈ కంపెనీలో చేరిన వారికి వేతనం నెలకు 16 వేలు ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు సంబంధిత విద్యార్హత కలిగిన వారు ఆగస్టు 22న ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూ కొరకు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో ఐటిఐ కేంద్రానికి వచ్చి తమ పేరు నమెదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ - 16(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆలయాలకు చేరుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వారివారి స్వగృహాల్లో అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారుఅమ్మవారికి ఇష్టమైన పండ్లు, పువ్వులు, పిండి వంటకాలు పెట్టి పూజించారు.అమ్మవారికి స్వాగత సూచికగా ఇళ్లముందు మహిళమనులు ముగ్గులుపెట్టి మామిడితోరణాలతో వరలక్ష్మికి ఘనస్వాగతం పలికారు. మహిళలు మహాలక్ష్మిదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వరలక్ష్మి వ్రతమహత్యాన్ని తెలుసుకున్నారు. ముత్తైదువులకు వాయనాలు ఇచ్చి పది కాలాల పాటు సుమంగళిగా ఉండే విధంగా ఆశీస్సులు అందుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మహిళ మణులు ఉదయం నుంచే పూజాది కార్యక్రమాలకు ఉపక్రమించారు

## కాల్వ శ్రీరాంపూర్ లో బంద్ ప్రశాంతం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా,ఆగస్టు 16 అక్షరం న్యూస్:**
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో స్వచ్ఛందంగా బంద్ ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ మాట్లాడుతూ బంద్ కు సహకరించిన వాణిజ్యసంస్థలకు వ్యాపారసంస్థలకు విద్యాసంస్థలకు బ్యాంకు సంస్థలకు మరియు హొటల్స్ షాపింగ్ మాల్స్ అన్ని బంద్ నిర్వహించడం జరిగిందని హిందువులు ఐక్యంగా ఉండాలని అన్నారు.బంద్ కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, చల్లచంద్రమౌళి, పూరెల్ల దిలీప్, రామన్న వెంకటేశ్వర్లు, శివ, దంతన పల్లి కృష్ణ, లక్ష్మణ్, శ్రావణ్, మల్యాల రమేష్, కారుపాకల శంకర్, దాసరి కృష్ణ, తాత రాజు, పంజల సతీష్, ఉల్లి రమేష్, బంగారి సతీష్, ముస్కు విజయ్, శ్రీకాంత్, తదితర హిందూ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ శక్తి మంథని నియోజకవర్గ అధ్యక్షునిగా మొగిలి



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 16 అక్షరం న్యూస్:**
మాదిగ శక్తి మంథని నియోజకవర్గ అధ్యక్షులుగా రామగిరి మండలం బేగంపేట్ కు చెందిన మడిపెల్లి మొగిలి ని నియామకం చేసినట్లు జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి తెలిపారు. ఈమేరకు శుక్రవారం మాదిగ శక్తి వ్యవస్థాపకులు సురేందర్ సన్నీ తో కలిసి మొగిలికి రవి పెద్దపల్లిలో నియామక పత్రం అందజేశారు.మాదిగలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రాణించాలని, ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయుట ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన సన్నీ, రావిలకు మొగిలి కృతజ్ఞతలు తెలిపారు.

## కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా కళాతపస్వి యెల్ల పోశెట్టి నియామకం...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 16 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారుల ఆత్మ గౌరవం సంక్షేమ బోర్డు ఏర్పాటుకై గత ఆరు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న ఏకైక ఫోరం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం హైదరాబాద్ అల్వాల్ లోని రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ కార్యవర్గ సమావేశం నందు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి ప్రతిపాదన మేరకు రాష్ట్ర కమిటీ ఆదేశ అనుసారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన కళాతపస్వి యెల్ల పోశెట్టి ని కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా నియామక ధ్రువీకరణ పత్రమును పంపిచనైనది గత 35 సంవత్సరాలుగా కళాకారుల సాంస్కృతిక కళా రంగం నందు చేస్తున్న కళా సేవలను గుర్తించి నియమించనైనదని తెలియజేస్తూ వీరి పదవి కాలం తేదీ 15-8-2024 నుండి 14-8-2025 వరకు రాష్ట్ర కన్వీనర్ గా కొనసాగుతారని తెలియజేశారు యెల్ల పోశెట్టి మాట్లాడుతూ నాకు కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇంద్ర కుమార్ టి యు ఎఫ్ ఛానల్ప్రతి నిధి వెంగల భాస్కర్ రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా కళాభివందనాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాకు రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలును తూచా తప్పకుండా మీ ఆదేశానుసారంగా పనిచేయగలనని మనసు పూర్తిగా తెలియజేస్తున్నాను.

## మాజీ సర్పంచ్ తీగల కుటుంబాన్ని పరామర్శించిన వాలీబాల్ క్రీడాకారులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 16 అక్షరం న్యూస్:**
రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తల్లి తీగల మల్లక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారి కుటుంబాన్ని సెంటినరీ కాలనీ కి చెందిన పలువురు వాలీబాల్ క్రీడాకారులు పరామర్శించారు. కీర్తిశేషులు తీగల మల్లక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోద్దుల.జగన్,పీవీరావు, సంగం రాజేందర్, సుంక ప్రవీణ్, బుద్దుల రవి,బూర్గు రాజు,బుడిగే. శ్రీధర్,చింతం కిరణ్,తన్నీరు ప్రదీప్,పాలేటి.రవి.మట్ట కనికేష్ పాల్గొన్నారు.

## నిండుకుండలా నాగార్జున సాగర్..

నల్లగొండ,ఆగస్ట్16: నాగార్జున సాగర్ జలాశయానికి వరద పెరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద పోటెత్తింది. ఎగువ కురిసిన వర్షాలకు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలోని ప్రాజెక్టులకు వరద రాగా.. డ్యామ్ జలకళను సంతరించుకున్నది. ఇప్పటికే జలాశయం నిండకుండను తలపిస్తున్నది. దీంతో సాగర్‌లోని 4 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 79,528 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ ప్రస్తుత, పూర్తి నీటిమట్టం 590 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 312 టీఎంసీలు. నాలుగు రోజుల కిందటి వరకు వరద ప్రవాహం రావడంతో 24 గేట్లు.. ఆ తర్వాత 18 గేట్లను ఎత్తి నీటి దిగువకు వదిలారు. రెండు రోజుల క్రితం వరద రావడంతో బుధవారం రెండు గేట్లను ఎత్తగా.. గురువారం వరద మరింత పెరిగింది. దాంతో ఆరు గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. వరద మరింత పెరగడంతో ఇవాళ నాలుగు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో సాగర్‌కు క్యూ కట్టారు. వరుసగా సెలవులు రావడంతో సాగర్ వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నది.

# ఆడపడుచులను అగౌరవపరిచే సంస్కృతి కాదు మాది

### మాజీ మంత్రి కేటీఆర్ వివరణ



**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**
కేటీఆర్ మహిళలపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. చివరకు ఆయన దిష్టిబొమ్మలను తగులబెట్టే దాకా వెళ్లింది. మహిళా సంఘాలు కూడా తీవ్రంగా మండిపడుతున్నాయి. ఆర్టీసీ బస్సులలో తెలంగాణ మహిళలు కుట్లు, అల్లికలు, నిత్యావసరాలు అమ్ముకుంటే తప్పేమిటని కాంగ్రెస్ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అవన్నీ అమ్ముకుంటే ఫర్వాలేదు..వాళ్లు ఎలాంటి బ్రేక్ డ్యాన్సులు చేసినా ఫర్వాలేదు..కానీ బస్సుల్లో టిక్కెట్ కొనుక్కుని సీట్లు దొరకక అల్లాడుతున్న జనాలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను కేవలం బస్సుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాఖ్యలు చేశానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ మహిళా కమిషన్ కేటీఆర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంది.తక్షణమే విచారణ జరిపించాలని మహిళా కమిషన్ ను ఆదేశించింది. దీనిపై మంత్రి సీతక్క సైతం కేటీఆర్ పై ఘాటుగానే స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని ..అది చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని కేటీఆర్ పై రివర్స్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తాను ఉద్దేశ పూర్వకంగా మహిళలపై అలాంటి కామెంట్స్ చేయలేదని..తనకు, తమ పార్టీకి మహిళలంటే ఎంతో గౌరవముందని అన్నారు. అనవసరంగా దీనిని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు.కించపరిచే ఉద్దేశం లేదుఒక వేళ తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరికైనా మనస్తాపం కలిగివుంటే క్షమించమని కోరుకుంటున్నానని అన్నారు. తనకు అక్కచెల్లెళ్లను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదని అన్నారు. కావాలనే కాంగ్రెస్ మంత్రులు దీనిని పెద్దగా చేసి రాజకీయం నడుపుతున్నారని అన్నారు. ఇలాంటి చీఫ్ ట్రిక్స్ వలన నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చామని అన్నారు. పెద్ద మనసుతో తెలంగాణ మహిళలు అర్థం చేసుకుంటారని..ఆ నమ్మకం తనకు ఉందని కేటీఆర్ అంటున్నారు.

# విషం చిమ్ముతున్న బిఆర్ఎస్ నేతలు

### ఏ పనిచేసినా బురదజల్లడమే వారి పని
### కెటిఆర్, హరీష్ రావులపై యెన్నం మండిపాటు



**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్‌లో కూర్చొని కొత్త వేషంలో ప్రజల్ని ఎలా మోసం చేయాలని ఆలోచిస్తుంటే.. కేటీఆర్, హరీశ్ రావులు కాంగ్రెస్‌పై విషం చిమ్ము తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ మంచి పని చేసినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, కేటీఆర్, ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వారిపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేస్తుంటే కేటీఆర్, హరీశ్ రావు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. వీరిద్దరూ
అధికారం పోయిన ఫ్రస్టేషన్‌లో ఉన్నట్లు అర్థం అవుతోందని ఆయన ఎద్దేవా చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రజల సొమ్ము దోచుకున్నారని, అపరిచితుడు సినిమాలో ఉండే శిక్షలన్నీ కేసీఆర్ కుటుంబానికి వేయాలని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న మహిళలపై రికార్డింగ్ డ్యాన్సులు అంటూ కేటీఆర్ అనుచిత వాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదేనా మీ సంస్కారం అంటూ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీశ్ రావులు సిరిసిల్ల, సిద్దిపేటలో కాకుండా బయటకు వచ్చి పోటీ చేయాలని శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో హరీశ్ రావు ఇరిగేషన్ మంత్రిగా అవినీతి ప్రాజెక్టులు కట్టారని ఆయన ఆరోపించారు. మీ పదేళ్ల పాలనలో రూ.1.30లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అలాంటి మీరు ఇంకా విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ విధ్వంసకర పాలన నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు. తెలంగాణకు దిష్టి చుక్కలుగా మీరిద్దరూ మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. కాగ్నిజెంట్ శంకుస్థాపన ఎలా సాధ్యం అని కేటీఆర్ విమర్శిస్తున్నారు. మా ప్రభుత్వం చిత్తశుద్ధి చూసి పెట్టుబడులు పెట్టేందుకు వారు ముందుకు వచ్చారని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు. మీరు కమీషన్లకు కక్కుర్తి పడుతున్నారని తెలిసి అప్పట్లో వారు వెనకడుగు వేశారని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు పాలన చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అనడానికి సిగ్గుండాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి తన సోదరులకు రాజ్యసభ సీటు ఇచ్చారా లేక కాంట్రాక్టులు ఇచ్చారా అంటూ ఆయన ప్రశ్నించారు. అలాంటి పనులు చేయాల్సిన అవసరం సీఎంకు లేదన్నారు. మీ ఎమ్మెల్యేలకు మీ మీదే నమ్మకం లేదని చెప్పుకొచ్చారు. హరీశ్ రావు ప్రతిపక్ష నేత కుర్చీలో కూర్చోవాలని రోజూ హంగామా చేస్తున్నారని, ముక్కు నేలకు రాసినా కల్వకుంట్ల కుటుంబం ఆయనకు ఏ పదవీ ఇవ్వదని ఎద్దేవా చేశారు. కష్టపడే నాయకుడని హరీశ్ రావుకు పేరుందని, దాన్ని కాపాడుకుంటే రాజకీయ భవిష్యత్ ఉంటుందని హితవుపలికారు. తెలంగాణ విధ్వాసానికి ఆయన కూడా కారణమని, తాను చేసిన తప్పులను ఇప్పటికైనా ఆయన సరిదిద్దుకోవాలని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి హితబోధ చేశారు.

# నగరంలో కమిషనర్ దానకిశోర్ ఆకస్మిక తనిఖీలు

### పలుచోట్ల రోడ్లు, మంచినీటి సమస్యలపై ఆరా





**హైదరాబాద్,ఆగస్ట్16(అక్షరం న్యూస్):**
హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలుత జర్నలిస్టు కాలనీలోని పాలపిట్ట
సర్కిల్ పరిసర ప్రాంతాల్లోని రహదారులపై ప్యాచ్ వర్క్స్ పూర్తి చేయకుండా వదిలేసిన గుంతలను పరిశీలించి స్థానిక అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పనులు చేపట్టినా.. ఎప్పటికప్పుడు రహదారుల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే వాటర్ లాగింగ్ పాయింట్‌ను గుర్తించి సంపు నిర్మించాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.వర్షం కాలంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున.. జీహెచ్ఎంసీ పరిధిలోని.. తరచూ చెత్త వేసే ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. జూబ్లీహిల్స్ రోడ్ నం.45, రోడ్ నం.70, గౌతంనగర్ బస్తీ, దీన్ దయాళ్ నగర్ బస్తీ, ఫిల్మ్ నగర్, పీఈటీ పార్క్ ప్రాంతాల్లో తరచూ చెత్త వేసే ప్రాంతాలు సైతం ఆయన పరిశీలించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో ఆయన మాట్లాడారు. అలాగే వారి సమస్యల్ని సైతం ఆయన అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా జరుగుతున్న పనులపై వారి నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.పారిశుద్ధ్య కార్మికుల హాజరు తదితర వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్యలుంటే.. ఉన్నతాధికారులకు తెలియజేయాలని వారికి సూచించారు. పని సమయాల్లో కార్మికులు తప్పనిసరిగా యూనిఫాం, హ్యాండ్ గ్లౌజ్ ధరించి.. రక్షణ చర్యలు పాటించాలన్నారు. అలాగే నగరంలో చెత్త ఎక్కువగా ఉత్పన్నమయ్యే ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులకు ఈ సందర్భంగా దానకిషోర్ సూచించారు. అలాంటి ప్రాంతాల్లో రెండు షిఫ్టులో చెత్త సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం.. పలు వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న నీటి నిల్వ సంపుల పనుల్ని ఆయన పరిశీలించారు. వర్షాకాలంలో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం వాటర్ లాగింగ్ పాయింట్లలో సంపుల నిర్మాణం చేపట్టాలని సంకల్పించింది. మొత్తం 140 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా.. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి అనువైన స్థలంలో ఈ నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించింది. అందులో భాగంగా ఖైరతాబాద్ జోన్, జూబ్లీహిల్ సర్కిళ్లలో రూ. 20 కోట్లతో మొత్తం 11 ప్రాంతాల్లో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల సంపులు నిర్మిస్తారు. వర్షం కురిసే సమయంలో ఈ సంపుల్లో నీటిని సేకరించి.. అనంతరం సమీపంలో ఉన్న నాలాల్లో పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ప్రస్తుతం వీటి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, ఈఈ విజయ్ కుమార్, జలమండలి జీఎం హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవాత్మక జిఎస్టీపై పునరాలోచన ఏదీ ?

### ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి
### ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ విధించడం ఎంతకాలం
### మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల

న్యూఢిల్లీ,ఆగస్ట్16:
భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జిఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి
పనికి జిఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జిఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిన గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జిఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో
లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతు న్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పోరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ధి కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 78ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ధి గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉన్న 500 రూపాయల విలువ ఇప్పుడు పది వంద నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాళ్టి వంద నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. అందుకు క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.

## ములుగు జిల్లా. నూగురు వెంకటాపురం. పోగొట్టుకున్న చరవాణీలు అప్పగింత.






**ములుగు/నుగూరు వెంకటాపురం/ఆగస్టు 16/ అక్షరం న్యూస్:-**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అవలంబిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వెంకటాపురం పోలీసులు పోగొట్టుకున్న చరవా ణిల ఆచూకీని కనిపెట్టి పట్టుకున్నారు.మండ లంలోని వెంకటాపురం,చొక్కాల గ్రామాలకు చెందిన మారిశెట్టి పార్థసారధి నాయుడు,గౌరారపు కృష్ణలు సంవత్సరం క్రితం సెల్ ఫోన్లు పోగొట్టుకొని వెతికి అప్పగించాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సిఈఐఆర్)పద్ధతిని ఉప యోగించి పోయిన సెల్ఫోన్లను వెతికి పట్టుకు న్నారు.గురువారం ఎస్సై కొప్పుల తిరుపతిరావు స్థానిక పోలీస్ స్టేషన్లో బాధితులకు చరవాణి లను అందజేశారు.సెల్ ఫోన్లు అప్పగించిన ఎస్సై తిరుపతి రావుకు బాధితులు ఇరువురు కృతజ్ఞ తలు తెలియజేశారు.

## రాష్ట్రంలో సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

– వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ..



**ఖమ్మం/ వైరా ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను జయప్రదం చేసిన పార్టీ నాయకులకు రైతులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని రైతు సదస్సులో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయటం రైతులకు వరం లాంటిదని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయటం ఈ ప్రాంత రైతుల అదృష్టమని అన్నారు. వరంగల్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ వాగ్దానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మంత్రివర్గం అమలు చేసి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు సూరంపల్లి రామారావు మున్సిపల్ చైర్మన్ జయపాల్, టౌన్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మచ్చ బుజ్జి, మట్టూరి కృష్ణారావు , కొప్పురావూరి శబరి నాథ్, ధర్నా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం పట్టణంలో సుడిగాలి

### పర్యటన చేసిన మంత్రి తుమ్మల..

ద్విచక్ర వాహనంపై పర్యటించి సమస్యలు తెలుసుకున్న మంత్రి..







**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు త్రీ టౌన్ ప్రాంతంలో నగరంలో ద్విచక్ర వాహనంపై మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ తో పర్యటించి పలు సమస్యలు తెలుసుకుని తగు సూచనలు జారీ చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మం మార్కెట్ ఏరియా ప్రకాష్ నగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.దంసలాపురం ఎగ్జిట్ పాయింట్ దగ్గరికి వెళ్లి ఎగ్జిట్ పనులను పరిశీలించి త్రీ టౌన్ ప్రాంతానికి కలిపే రోడ్డుని డబల్ రోడ్డు ఏర్పాటునీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య నగర మేయర్ పూనకొల్లు నీరజ,సాధు రమేష్ రెడ్డి,కమర్తపు మురళి, తిలక్,తల్లాడ రమేష్, ఆళ్ల అంజిరెడ్డి, కొప్పెర ఉపేందర్, గజ్జల వెంకన్న,వల్లపు ఉపేందర్, ఖాదర్ బాబా, మందడపు బ్రహ్మారెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థినికి ఆర్థిక చేయూత..




**ఖమ్మం/వైరా ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా బ్రాహ్మణపల్లి కు చెందిన ఇంజనీరింగ్ చదువుతున్న అఖిలకు కాలేజీ ఫీజులు నిమిత్తం 20.000 రూపాయలు ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థిక సాయంతో శుక్రవారం ఎం కే టవర్ నందు అందించారు. ఆర్థిక స్తోమత లేని నిరుపేద విద్యార్థులకు పై చదువుల నిమిత్తం ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అండగా ఉంటుందని కాపా మురళి కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ కొల్లా రాంబాబు, జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, లయన్స్ సభ్యులు చెరుకూరు శ్రీనివాసరావు, చింతోజు నాగేశ్వరరావు, తాటికొండ రాము, కట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశం..

### హాజరైన జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
కూసుమంచి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన మండల ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూని యన్ సభ్యత్వ నమోదు కార్యక్ర మం దిగ్విజయం గా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండలంలో ఇరిగే షన్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వారికి రావలసిన యూనిఫాం, ఇళ్ల ప్లాట్లు ఇప్పించుట గురించి తీర్మానం చేశారు . ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కోశాధికారి ఈశ్వర బహదూర్ మరియు పాలేరు ఇరిగేషన్ డివిజన్ బాధ్యులు గుండమల్ల రవీందర్, మండల బాధ్యులు మోరు అజయ్,ఉల్లోజు వెంకన్న,తెలగమల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అన్నబాహు సాటే అడుగుజాడలాలో యువత నడవాలి ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /ఆగస్టు 16 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని అన్నబాహు సాటే జయంతి గ్రామస్థులు ఘనంగా నిర్వహించడం జరిగింది. అన్నబాహు సాటే జయంతి ఉత్సవం లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు మండల ప్రజలు స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. 104వ అన్నబాహు సాటే జయంతి సందర్భంగా ఎమ్మెల్యే కాంతారావు అన్నబాహు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించడం జరిగింది. సభలో ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ మహనీయుడు అన్నబాహు సాటే సూచించిన మార్గాలను అనుసరించి మంచి పేరు ప్రక్యత సాధించాలని కోరారు. అన్నబాహు సాటే నిరంతరం కృషి స్వభావ్ కూడని తెలిపారు. యువత అన్నబాహు సాటే ను ఆదర్శంగా తీస్కొని ఉన్నత విద్యను ఆస్వాదించి జీవితాలను ఉజ్వలంగా మార్చుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ను అమలు చేసి విద్య ఉద్యోగాలలో ప్రతి ఒక్కరు లాభం కలుగే విధంగా కార్యాచరణ చేపట్టడం జరుగుతుందని. అన్నబాహు సాటే జయంతి సందర్భంగా అన్నబాహు సాటే కార్యక్రమం నిర్వహణ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం పూట అన్నబాహు సాటే జయంతి ఉత్సవం ర్యాలీ ఘనంగా భక్తి శ్రద్ధ తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞకుమార్, బాలాజీ కర్రేవార్, తుకారాం, దశరథ్, రాజు, బాలు షిండే, జావీద్ పటేల్, హన్మంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రఘు రాముడి తీపి కానుక..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
పెనుబల్లి:"సారూ.. ఇవాళ నా బిడ్డ అన్నప్రాశన.. మీ దీవెనలు కావాలి.." అని ఓ ఆడపడుచు చెప్పగానే.. ఖమ్మం ఎంపీ మనసారా చిన్నారిని ఆశీర్వదించారు. అన్నం పాయసాన్ని ఆ పాపాయికి తినిపించి.. చల్లంగా ఉండాలంటూ దీవించారు. శుక్రవారం విస్తృత పర్యటనలో ఉన్న ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా కు చేరుకున్నప్పుడు ఈ మమకార దృశ్యం చోటుచేసుకుంది. ఎంపీ ఈ తీపి కానుక.. తమకెప్పుడూ గుర్తుండిపోతుందని ఆ చిన్నారి తల్లిదండ్రులు భూక్యా మంగ్యా, నవ్యశ్రీ ఆనందం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

### ఆధ్యాత్మికశోభనుసంతరించుకున్నఆలయాలు

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు16/అక్షరం న్యూస్:**
శ్రావణమాసంరెండవ శుక్ర వారం పౌర్ణమికి ముందు జరుపుకునే వర లక్ష్మివ్రత పూజలు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం తో పాటు మండల కేంద్రంలోని ఆయా గ్రా మాలలో మహిళలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ గృహాల లో వరలక్ష్మి ప్రతిమ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## నేడు తల్లాడ మండలంలో విద్యుత్ కు అంతరాయం..



**విద్యుత్ శాఖ ఏఈ రాజేష్**
**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని అన్ని గ్రామాలకు ఈనెల 17వ తేదీన విద్యుత్కు అంతరాయం కలగనుందని తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ విలేకరులకు తెలిపారు. శనివారం తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని వెల్లడించారు. కావున మండల పరిధిలోని అన్ని గ్రామాల వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు. సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు అంతరాయం ఉందని తెలిపారు.

## నారపోగు ప్రసాదును పరామర్శించిన వాసిరెడ్డి రామనాథం..





**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని బిళ్లుపాడు గ్రామానికి చెందిన దాడికి గురి అయిన టీడీపీ నాయులు నారపోగు ప్రసాద్ ను ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పరామర్శించారు. అతనిపై జరిగిన దాడిని ఖండించి దైర్యం చెప్పిన డాక్టర్ వాసిరెడ్డి రామనాథం. ఆ ధైర్య పడోద్దని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు తెదేపా నాయకులు ఉన్నారు.

# మిత్రుడి అంత క్రియలకు ఆర్థిక సహాయం



**రాజన్న సిరిసిల్ల /గంభీరావుపేట/ఆగస్టు16(అక్షరం న్యూస్)** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల1999-2000 సంవత్సరంలో వారితో పాటు విద్యను అభ్యసించిన మిత్రుడు సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ%శీ% పేదరికంలో ఉండగా తోటి విద్యార్థులు అంత్యక్రియలకుగను 19000 నగదు సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశాను.అనంతరం వారు మాట్లాడుతూ మాతో కలిసి చదువుకున్న మిత్రులు చిన్న వయసులో చనిపోవడం బాధాకరమని.సుధాకర్ కి ఒక్క కుమారుడు కూతురు.ఉండగా ఇంటికి పెద్ద దిక్కు కోల్పోయిన వీరి కుటుంబంనీ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

# పలు కుటుంబాలకు ఎంపీ రఘురాంరెడ్డి పరామర్శ..

## అండగా ఉంటామంటూ అభయం ..





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)** తల్లాడ/కల్లూరు/పెనుబల్లి ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, ప్రేమలత దంపతులు హఠాన్మరణం చెందగా.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురా%శీ% రెడ్డి శుక్రవారం బిల్లు పాడు గ్రామంలోని నివాసానికి వెళ్లారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబుతో కలిసి మృతుల చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణమూర్తి కుమారులు కిషోర్, రాములను ఓదార్చారు. అనంతరం ఎంపీ ఎన్నికల కాలంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి నివాసాలకు వెళ్లి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సూరయ్య బంజర తండాలో భూక్యా రాము, లంకా సాగర్ గ్రామంలో ధరంసోతు కిరణ్ కుమారుడు చనిపోగా.. వారి చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఆర్థిక సాయం అందజేసి..కాంగ్రెస్ పార్టీ, తాను అండగా ఉంటామని.. అభయమిచ్చారు. జానీ మియా తల్లికి నివాళి..క్రీసెంట్ ఫార్మా కంపెనీ యజమాని ఎస్కే. జానీమియా తల్లి రాబియా బీ అనారోగ్యంతో చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఆమె కుమారులు జానీ మియా, అబ్దుల్ రెహమాన్ లను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకులు పాప బత్తిని నగేష్ నివాసానికి వెళ్లి .. పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు దీవెల కృష్ణయ్య, కొప్పుల చంద్రశేఖర్ రావు, కొమ్మినేని బాబు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కేశవరెడ్డి, నారా పోగు వెంకట్, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసఫ్, శ్రీను, రామ అప్పారావు, తుమ్మలపల్లి రమేష్,ఎర్రి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను కోదండరాం ఆదుకోవాలి..

## తెలంగాణ ఉద్యమ నేత డీఆర్ కే రాజు..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను నూతనంగా ఎమ్మెల్సీ బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కోదండరాం గుర్తించి వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ నేత రామకోటమరాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు తీసుకురావలసిన బాధ్యత కోదండరాంపై ఉందన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమం కోసం బలిధానము అయిన కుటుంబలను ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారుల పరిస్థితి ప్రభుత్వానికి వివరించి వారిని అన్నివిధాలా ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడడం కోసమే నీటి శుద్ధి కేంద్రాలు

## ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 16(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలం, బయమ్మపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే మాతృ మూర్తి అయిన విజయలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో శుద్ధ జల కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం 5 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సి.సి రోడ్డు శంకుస్థాపన మరియు బోర్ వేల్ ను ప్రారంభించిన శాసనసభ్యులు . చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పడాల రాజు గుండేటి ఐలయ్య యాదవ్ పిట్టల రవికుమార్ రాగిటి శ్రీనివాస్ రెడ్డి అంకం రమేష్ బోడకుంట శంకర్ నీర్ల శ్రీనివాస్ ఆలేటి సంపత్ రెడ్డి పడాల నరేష్ కావటి రాజు తిప్పారపు సంపత్ తోలుసూరి కొమురయ్య అంబాల కొమురయ్య బొంగోని శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బయమ్మపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి, సంక్షేమాన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు...

## కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితమై.. హరీష్ రావు తో తప్పుడు వ్యాఖ్యలు చేయిస్తున్నారు

## కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎంతో చేశాం..ఈ ఐదేళ్లలో ఆదర్శంగా నిలుపుతాం ...

**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**





సత్తుపల్లి: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలే కావస్తున్నా.. అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని..గతంలో బీఆర్ ఎస్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించి.. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి విమర్శించారు. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయితో కలిసి ఆమె క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతుల రుణమాఫీ ని అమలు చేశామని, మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి.. తదితర ఆరు గ్యారెంటీల ద్వారా పేదలకు లబ్ధి కలిగిస్తున్నామని అన్నారు. రూ.వేలాది కోట్ల రూపాయల నిధులు వెచ్చించి..ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు.హరీష్ కు లెక్కలు తెలియవేమో.. సీతారామ ప్రాజెక్ట్ ను 90 శాతం తామే పూర్తి చేశామని హరీష్ రావు అంటున్నారని.. రూ.19 వేల కోట్ల వ్యయ ప్రణాళికలో ఆ ప్రభుత్వం కేవలం రూ.7వేల కోట్లే వెచ్చించిందని ఎంపీ రఘురామిరెడ్డి తెలిపారు. వారు 39 శాతమే కట్టించారనే కనీస జ్ఞానం లేకుండా పోయిందని, గతంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ కు లెక్కలు కూడా తెలియవా..? అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమయ్యారని, హరీష్ రావు ద్వారా తప్పుడు విమర్శలు చేయిస్తున్నారని తెలిపారు. రైతులందరి రుణాలు మాఫీ చేసిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు సిసలైన రైతు బంధువు, రైతు మిత్రుడు అని ఎంపీ కొనియాడారు.కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు రీ ఆర్గనైజేషన్ కింద నిధులు ఇవ్వాల్సి ఉండగా దానిని కేంద్రం విస్మరించింది అని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. నిర్మలా సీతారామన్ రీ ఆర్గనైజేషన్ స్కీం కింద వివిధ నిధులను ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే ప్రకటించి.. మనకు అన్యాయం చేశారని తెలిపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డిని.. ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, సీనియర్ నాయకులు మట్టా దయానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, ఉడతనేని అప్పారావు, చల్లగుళ్ల నరసింహారావు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకి బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు ..

## ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ , ఇన్స్పెక్టర్ రాము






**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**

యువత మత్తు పదార్థాలకి బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్, %ు+ూచీదీ% ఇన్స్పెక్టర్ రాము అన్నారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ఎదురయ్యే అనర్థాలపై యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం వన్ టౌన్ పోలీసులు నగరంలోని (ఏఎస్ ఆర్) జూనియర్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాలల్లో సదస్సులు, సెమినార్లు నిర్వహించి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ...యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, మత్తు అనే మహమ్మారి నుంచి కాపాడేందుకు భాగస్వాములు కావాలని అన్నారు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం అన్నింటికంటే భయంకరమైన వ్యాధని అది చాప కింద నీరులా వ్యాపి చెందకుండా ముందస్తు అప్రమత్తం చాల కీలకమైనది అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారని అరికట్టడానికి పోలీసులు, విద్యాసంస్థల యాజమాన్యాలు సంయుక్తంగా చర్యలు చేపట్టాలని అన్నారు. దీనివల్ల సత్ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికిప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# కొండూరి విజయలక్ష్మి జ్ఞాపకార్థం లైబ్రరీ ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు16 (అక్షరం న్యూస్)** గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామంలో కొండూరు రాధమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు లక్షల రూపాయలతో కొండూరి జగన్మోహన్ రావు సతీమణి విజయలక్ష్మి గారి జ్ఞాపకార్థం లైబ్రరీ ప్రారంబించార్.ఈ సందర్భంగా వార్ మాట్లాడుతూ లైబ్రరీలో ఇంకా కావలసిన పుస్తకాలని అందిస్తానని గ్రామంలో ఉన్న యువకులు పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు పుస్తకాలను చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం జగన్మోహన్ రావును లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట తరపున ఘనంగా సన్మానం చేశారు ఇకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలం సోమయ్య. ముత్యాల శ్రీనివాస్ రెడ్డి.పయ్యాల రామచంద్రం.గ్రామ పెద్దలు పుర ప్రముఖులు ఉపాధ్యాయ బృందం,తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి..

## గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్)**

మహిళలు ఆర్టీసీ బస్సుల్లో బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్స్ చేయి చేసుకోవచ్చని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని రాష్ట్ర గిడ్డంగలు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విమర్శించారు..ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనంచేశారు..ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేటీఆర్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేటిఆర్ తక్షణమే మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు..ఆడవాళ్లు బస్సుల్లో కుట్లు అల్లికలు చేసుకుంటే తప్పేంటి, సమయం వృధా చేయకుండా పనిచేసుకోవడం తప్పా అని ప్రశ్నించారు.. కేటీఆర్ పై కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్లు కేసు నమోదు చేయాలని కోరారు.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోండి గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పిన మీకు బుద్ధి రావట్లేదు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు.. ఇప్పటికైనా మీ అహంకారమైన మాటలు మానుకోని మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు..

# డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి...

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి. కర్ణన్**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 16( అక్షరంన్యూస్ )**

డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం కమీషనర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి అధికారులతో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోను డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, డెంగ్యూ నియంత్రణ పై వైద్య ఆరోగ్య శాఖతోపాటు స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రై డే కార్యక్రమాల వల్ల దోమల వృద్ధిని అరికట్ట వచ్చన్నారు. పరీక్షలు పెంచాలని, పాజిటివ్ వచ్చినచో, సంబంధికులు, చుట్టుప్రక్కల నమూనాలు సేకరించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే రెగ్యులర్ గా చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటుచేసి, గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికి తిరగడం, ప్రజల్లో అవగాహన కల్పించడం చేయాలన్నారు. నీరు నిల్వ లేకుండా చూడడం, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం చేయాలన్నారు. వచ్చే 2-3 నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డెంగ్యూ తో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సేకరించే నమూనాలు టి హబ్ కు, ప్రయివేట్ ఆసుపత్రుల నమూనాలు ఐడిఎస్పి ల్యాబ్ లకు పరీక్షలు చేయించాలని అన్నారు. ప్లేట్లెట్ కౌంట్ పై ప్రజల్లో భయం పోగొట్టి తగు చికిత్స అందించాలని అన్నారు. ప్లేట్లెట్, బ్లడ్ సరిపోవునంతగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. కావాల్సిన మందులకు ఇండిట్ పంపాలన్నారు. మంజూరు పోస్టులు భర్తీ చేయాలన్నారు. అంతకుముందు కమీషనర్ కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రెఫరల్, అంబులెన్స్, డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి లు వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నది అడిగారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ ఓపి రోజువారి ఎంతమంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని, మెరుగైన సేవలు అందించి నమ్మకం పెంచాలని అన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకై పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.





జిల్లా ప్రధాన ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేశారు. రేడియాలజీ కేంద్రాన్ని పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగారు. పరీక్షల రిజిష్టర్ పరిశీలించారు. టీ హబ్ కేంద్రాన్ని పరిశీలించారు. డెంగ్యూ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రోజువారి వస్తున్న పరీక్షల శాంపిల్స్, ఏ ఏ పరీక్షలకు ఎక్కువగా శాంపిల్స్ వస్తున్నది, టి హబ్ లో ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్నది, ఎంత వ్యవధిలో పరీక్షా ఫలితాలు అందజేస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దానవాయిగూడెం లో క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రై డే కార్యాచరణ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని, వ్యాధులు వచ్చిన చోట వెంటనే చికిత్స అందించి, వ్యాపించకుండా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రై డే ను పటిష్ఠంగా చేపడుతున్నట్లు తెలిపారు. స్లమ్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిబిరాలు నిర్వహించడం చేయాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిటీసీఓ డా. సుబ్బారావు, ఇంచార్జ్ జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సైదులు, డా. సీతారాం, ప్రోగ్రామ్ అధికారులు డా. చందు నాయక్, డా. రామకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, అధికారులు పాల్గొన్నారు.

## ఆలయానికి నేమ్ బోర్డు వితరణ చేసిన సతీష్ దంపతులు

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 16(అక్షరం న్యూస్)**




ఓదెల గ్రామంలోని శివాలయంలో శ్రావణమాసం లో వచ్చిన శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మీవ్రతం సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రజలు శివునికి అభిషేకాలు చేసి అమ్మవారికి ఓడు బియ్యం పోసి వ్రతం ఆచరించారు .ఈ సందర్భంగా ఓదెల మల్లిఖార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త డాక్టర్ కనిపరెడ్డి సతీష్ కుటుంబ సమేతంగా శివాలయం లో దర్శనం చేసుకొని పూజలు చేసి శ్రీ శంభూలింగేశ్వర స్వామి నేమ్ బోర్డును కానుకగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి దూపం నాగేంద్రయ్య మాట్లాడుతూ ఈ ఆలయం పూర్వం కాకతీయ రాజుల కాలంలో నిర్మించబడింది ఈ ఆలయంలో ని శివుడు విశేషమైన శక్తులుగల మహిమాన్వితమైనది ఎలాంటి సత్యమైనకొరికలైన మనస్ఫూర్తిగా కోరుకుంటే ఈ దేవుడు తీర్చుతాడని భక్తుల విశ్వాసం అందుకే ఇక్కడికి ఇతర గ్రామాల భక్తులు కూడా వచ్చి పూజలు అభిషేకాలు హోమాలు చేస్తారు.గ్రామంలోని ప్రజలు దాతల రూపంలో సహకరించి ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు వారికి ఆ శివయ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ వుంటాయని అన్నారు. అనంతరం సతీష్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి దూపం నాగేంద్రయ్య అర్చకులు మరియు దాతలు శ్రీపతి మహేష్,రామంచ రామకృష్ణ,రామడుగు వెంకటేష్,తాటికొండ రాజ్ కుమార్,రాజయ్య ముద్దసాని,అనిల్,కాసరపు రాజు,శ్రీను,సాగర్,రాజేశం మరియు భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 16/అక్షరం న్యూస్:**

విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలోని నాగిరెడ్డిపేట మండలం జలాల్ పూర్ గ్రామంలో చోటుచేసుకుంది నాగిరెడ్డి పేట్ ఎస్ ఐ మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్ర కారం జలాల్ పూర్ గ్రామానికి చెందిన చి ట్కుల పోచయ్య(38)తన పొలంలో శుక్ర వారం ఉదయం 9 గంటల సమయంలో త నఅల్లుడు చిట్కుల రమేష్ తో కలిసిపొలం వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైర్లుసరిచేసే క్రమం లో ప్రమాదవశత్తు కరెంట్ షాక్ తగిలి అక్క డికక్కడే చనిపోయినట్లు తెలిపారు మృతు ని భార్య పారిజాతం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడికి నిరసనగా చొప్పదండి పట్టణ బంద్ విజయవంతం

### -హిందూ సంఘాల ఐక్య వేదిక



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 16 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్నటువంటి అరాచకం,హత్యాకాండలకు నిరసనగా బంగ్లాదేశ్ లో మతసామరస్యం నెలకొనేలా బంగ్లాదేశ్ మత చాందసవాదులకు వ్యతిరేకంగా చొప్పదండిలో హిందూ సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు చొప్పదండి బంద్ కు పిలుపును ఇచ్చారు.చొప్పదండి పట్టణ వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.చొప్పదండి పట్టణ ప్రజలు కుల వర్గ సంఘాలకు అతీతంగా సంఘటితమై చొప్పదండి పురవీధుల గుండా హిందూ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ తీశారు.ఈ బంద్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలను హిందూ సంఘాల ఐక్య వేదిక వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, హిందూ సంఘాల ఐక్య వేదిక సభ్యులు కొల్లూరి ఆనందం, దండె లింగన్న, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మోలుమురి రమేష్, పొన్నాల తిరుపతి, దూస రాము, ఎన్నం మునింధర్, కొక్కుల కనకయ్య, చీకట్ల లచ్చన్న, బొల్లం సాంబమూర్తి, పచ్చునూరి తిరుపతి, చెట్ల రాంకిషన్, చెట్టిపేల్లి కిషన్, గుర్రం ఆనందరెడ్డి, రవీందర్ రెడ్డి మోలుమురి రాజేశం, సిరిపురం శ్రీనివాస్, గంగారాం, ఇప్పనపెల్లి రాజేశం, మంచికట్ల మల్లేష్, చిల్ల శ్రావణ్, గుండేటి శివ, తాడూరి శివ, చల్ల అనూప్, నలుమాచు సుధాకర్, కొక్కుల శ్రీనివాస్, వివిధ సంఘాలు, వాణిజ్య వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హొటల్స్, షాపింగ్ మాల్స్ ల సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ లో పారిశుద్ధ్య కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌ను సస్పెండ్ చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ కి వినతి పత్రం ఇచ్చిన ప్రజా సంఘాల నాయకులు.**

**జ్యోతి నగర్ ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోని పారిశుద్ధ్య కార్మికులను వేధింపులకు గురి చేయడం తో పాటు విజయ్ అనే పారిశుద్ధ్య కార్మికుడి ఆత్మహత్యకు చేసుకోవడానికి కారకుడైన హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ను సస్పెండ్ చేయాలని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ ని కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చిన అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థలోని పారిశుద్ధ్య విభాగం మొదటి నుండి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ రామగుండం నగరపాలక సంస్థ పేరును పరువు ప్రతిష్టను మంటగల్పుతున్నారని వారు ఆరోపించారు . స్వాతంత్ర్య దినోత్సవం రోజున పారిశుద్ధ్య విభాగం కు చెందిన ఒక కార్మికుడు విజయ్ పారిశుద్ధ్య విభాగం లో హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కిరణ్ భయంకరమైనటువంటి వేధింపులు భరించలేక రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం లోనే గౌరవ మేయర్, కమిషనర్ గార్లు , ఇతర ప్రజాప్రతినిధులు జెండా ఆవిష్కరించిన కొద్ది క్షణాల్లో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయడం నిజంగా దురదృష్టకరమైనటువంటి పరిణామమని వారు పేర్కొన్నారు. అవినీతిపరుడైనటువంటి హెల్త్ అసిస్టెంట్ కిరణ్ పై అనేకమైనటువంటి ఆరోపణలు ఉన్నప్పటికీ ముఖ్యంగా పెట్రోల్,డీజిల్ కుంభకోణానికి పాల్పడుతున్నారని, కొంతమంది అధికార పార్టీ నేతల అండదండలతో నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అనే నియంతలా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు. గతములో కూడ ఇతని పై ఫిర్యాదు చేయడం జరిగిందని వారు గుర్తు చేయడం చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులను టార్గెట్ గా చేస్తూ తనకు నచ్చిన వారికి ఒక రకమైన పనులు, తనకు గిట్టని వారిని ఇంకో రకమైనటువంటి పనులను చేయిస్తూ ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రేరేపిస్తున్నాడని మీ దృష్టికి తీసుకురావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. కనుక ఆయన చేసే అవినీతి ఆరోపణలు, కార్మికుల వేధింపులపైన, సమగ్ర విచారణ చేసి ఆయనను సస్పెండ్ చేయాలని వారు కోరారు. అదే విధంగా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రామగుండం నగరపాలక సంస్థ లోని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వంద మందికి పైగా పార్లమెంటు ఎన్నికలలో పనిచేసిన వారికి వేతనాలు అందలేదని కనుక వారికి వేతనాలు ఇప్పించగలరని వారు కోరారు. అదేవిధంగా 2020వ సంవత్సరంలో పారిశుధ్య విభాగం కు సంబంధించిన కార్మికుల భద్రత కొరకు మరియు వారి అవసరాల కొరకు సొసైటీ గ్రూప్ గా అప్పుడున్న నగర కమిషనర్ ఐఏఎస్ గారు ఏర్పాటు చేయించడం జరిగింది. దానిలో భాగంగా ఇప్పటివరకు అట్టి నిధులు ఎక్కడున్నాయి? ఎవరి దగ్గర ఉన్నాయి? వాటిలో ఖర్చు ఎంత ఐనాయి, ఎంత ఉన్నాయి, వాటిని చూసుకునేది ఎవరు? అనే విషయాల పై సమగ్ర విచారణ చేసి కార్మికులకు అన్ని రకాలుగా న్యాయం చేసే విధంగా చూడాలని వారు కోరారు.అనంతరం గౌరవ అదనపు కలెక్టర్ అరుణశ్రీ గారు సానుకూలంగ స్పందించారు. సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకుంటమాని హామీ ఇచ్చారు.

## కొలిమికుంట మొదటి అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం సభ

**-ప్రతి నెలా పిల్లల బరువు, ఎత్తు పరీక్షించుకోవాలని -పిల్లల తల్లులకు సూచన**



**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 16 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి మండలం కొలిమికుంట లోని మొదటి అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం సభ నిర్వహించారు.ప్రతి నెల పిల్లల బరువులను అంగన్వాడీ కేంద్రం లోనే తీపించుకోవాలని తల్లులకి చెప్పారు.ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లల తల్లి దండ్రులకు పిల్లల యొక్క బరువు, ఎత్తు గురించి తెలిపినారు.గర్భిణీ స్రీలను, బాలింతలను అంగన్వాడీ కేంద్రం లోనే తిని వెల్లాలని వారికీ చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతిరావు, ఎంపీడీవో సార్ వేణుగోపాల్ రావు,ఎంపీవో రాజగోపాల్ రెడ్డి, విలేజ్ సెక్రటరీ లీలాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి కిరణ్, స్తానిక అంగన్వాడీ టీచర్ బి మల్లేశ్వరి, ఐకెపి సీఏలు గంగ,సునీత,ఏఎన్ఎం సుమలత,ఆశ వర్కర్, గర్భిణీలు,బాలింతలు పిల్లల తల్లులు పాల్గొన్నారు

## మహిళలపై అనుచిత వాక్యాలు చేసిన కేటీఆర్ బేషరతుగా "క్షమాపణ" చెప్పాలి

**-విలేకరుల సమావేశంలో డిమాండ్ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా లీడర్లు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 16 (అక్షరం న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మహిళలపై అనుచిత వాక్యాలు చేసినందుకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా లీడర్లు సిరిసిల్ల పట్టణ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ బస్సు కల్పించినందుకు కేటీఆర్ ఓరువలేకపోతున్నారని ఎండిపడ్డారు. బస్సులో మహిళలు ప్రయాణం చేస్తూ కుట్లు అల్లికలు అల్లం ఎల్లిగడ్డలు పొట్టు తీస్తున్నారని అంటూ రికార్డింగ్ డ్యాన్సులు బ్రేక్ డ్యాన్సులు డిస్కో డ్యాన్సులు చేసుకుంటే మాకేంటి అంటూ అవహేళన చేసిన కేటీఆర్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో మీ ప్రభుత్వం మహిళలు ఓట్లు వేస్తేనే అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. మీ చెల్లెలు కవిత లాగా లిక్కర్ స్కామ్ చేసి తీహార్ జైలుకు వెళ్లలేదని అన్నారు. మీకు ప్రజల సమస్యలపై పోరాడే శక్తి లేదని అందుకే మతి భ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప, మడుపు శ్రీదేవి, కోడం అరుణ, కోడం సుధా, అష్ట తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను సందర్శించిన.. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం / ఆగస్టు 16 /అక్షరం న్యూస్**



: వేరే రాష్ట్రాల నుండి భద్రాచలం కు వచ్చే టూరిస్టులకు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన పాత తరం కళాకృతులు మరియు వాటి చరిత్ర తెలిసే విధంగా మ్యూజియములో పొందుపరచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి, మ్యూజియంలోని పాత తరానికి సంబంధించిన కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామ చంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండి భక్తులతో పాటు, పాపికొండలు తిలకంచడానికి టూరిస్టులు అధికంగా వస్తారని, వారు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించే విధంగా సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయాలని అన్నారు. మ్యూజియమును టూరిస్ట్ స్పాట్గా చేయాలంటే మ్యూజియమును ఇంకా అభివృద్ధి చేయాలని, అలాగే ఆదివాసి గిరిజన గ్రామాలలో పాతతరం సంతతికి చెందిన ఇండ్లు, గిరిజన కుటుంబాలు, గొడ్డు గోదా పాతకాలం అరకలు, బుట్టలు వారు ధరించే నగలు అన్నీ ఉండే విధంగా ఏర్పాటు చేసుకొని, గిరిజన మ్యూజియం సందర్శనకు వచ్చిన వారికి ఆ పల్లెటూరులో ట్రైబల్ కల్చర్ మరియు ఆదివాసి వంటకాలు పాత తరం వస్తువులు బస చేయడానికి పూరి గుడిసెలు ఉండే విధంగా చూసుకుంటే వచ్చిన టూరిస్టులు అక్కడ బస చేసి వారు అనుభూతి చెంది ఆనందిస్తారని, అక్కడి గిరిజనుల జీవన విధానాలు టూరిస్టులకు తెలియజేసే విధంగా చూడాలని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంను టూరిస్ట్ స్పాట్గా తయారు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహారావు ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, చలపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం సమయానుకూలంగా పౌష్టికరమైన ఆహారం అందించాలి



**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ స్పెషల్ సెక్రటరీ శరత్**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల కళాశాల, పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా మెనూ ప్రకారం సమయానుకూలంగా పౌష్టికరమైన ఆహారం అందించి ప్రతిరోజు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, టీచర్లు తప్పనిసరిగా ఉండేలా సంబంధిత డిడి ట్రైబల్ వెల్ఫేర్, డిటిడివోలు, ఆర్ సి ఓ గురుకులం అధికారులు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ స్పెషల్ సెక్రటరీ శరత్ అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాదు నుండి ఎస్సీ గురుకులం సెక్రెటరీ అలుగు వర్షిని, ఎస్టీ గురుకులం సెక్రెటరీ సీతామాలక్ష్మి, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, విద్యాశాఖ డిడి చందనతో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలల నిర్వహణ తీరుపై జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో, వసతి గృహాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున పాఠశాలల ముందు కానీ, పాఠశాల పైన కానీ నీరు నిలువ లేకుండా చూడాలని, డ్రెయిన్ వాటర్ ఉంటే వెంటనే తొలగించాలని, అలాగే పాఠశాల ఆవరణలో పాఠశాల చుట్టుపక్కల చెట్లపొదలు ఏమన్నా ఉంటే తొలగించాలని అన్నారు. ప్రతి పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల కొరకు నియమించిన ఏఎన్ఎం సేవలు తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని, విద్యార్థిని విద్యార్థులకు వైరల్ ఫీవర్ లేదా ఇతర సేజనల్ వ్యాధులు వస్తే వెంటనే స్పందించి దగ్గరలో ఉన్న పీహెచ్సీకి తీసుకెళ్లి చికిత్సలు చేయించాలని, వ్యాధులు గనుక సీరియస్ అయితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ విద్యార్థిని విద్యార్థులకు జిల్లా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ప్రతి ఇనిస్టేషన్లో వంట గదులు శుభ్రంగా ఉంచుకోవాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి సమయానుకూలంగా వంట చేసి విద్యార్థిని విద్యార్థులకు అందించాలని, ఇన్స్టిట్యూషన్లో విద్యార్థిని విద్యార్థులకు తయారు చేసే వంటకాలు ఫుడ్ పాయిజన్ కాకుండా జాగ్రత్తలు వహించాలని, సంబంధిత వార్డెన్ ప్రతిరోజు వంటగదిని ఫుడ్ ను పరిశీలించాలని అన్నారు. సంబంధిత ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు ప్రతి ఇన్సిషన్లో మెడికల్ క్యాంపులు నిర్వహించే విధంగా జిల్లా వైద్యాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి. రాహుల్ మాట్లాడుతూ ఇప్పటివరకు మారుమూల ప్రాంత ఇన్స్టిట్యూషన్లలో వైద్యశాఖ సిబ్బంది సహకారంతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, మిగిలి ఉన్న ఇన్స్టిట్యూషన్లో తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని, అన్ని ఇన్స్టిట్యూషన్లలోని కుక్ కామాటీలకు కొత్త కొత్త వంటకాలు ఎలా తయారు చేయాలో వాటికి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత హెచ్ఎం వార్డెన్లు, ఉపాధ్యాయులు బాధ్యత వహించేలా ఆదేశాలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఏటీడీవో అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ చరవాణి కౌంటర్ వేలం ఖరారు

### నాలుగోసారి నిర్వహించిన వేలం పాటలో 12,75,000 దక్కించుకున్న గుత్తేదారుడు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**




రామయ్య దర్శనానికి వచ్చే భక్తుల మొబైల్ ఫోన్లను భద్రపరిచే కౌంటర్ నిర్వహణకు జరిగిన వేలం పాట ఇప్పటికే అనువార్య కారణాలతో మూడు సార్లు రద్దుకాగా నాలుగో సారి 12 లక్షల 75 వేలకు గుత్తేదారుడు దక్కించుకున్నారు. ఆలయ లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతి లేని కారణంతో సుదీర్ఘ ప్రాంతాల నుండి రామయ్య దర్శనంకు వచ్చే భక్తులు తమ చరవాణి లను ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కౌంటర్ వద్ద భద్రపరచుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారన్న విషయం తెలిసిందే. పాత కాంట్రాక్టర్ కాల ముగియడంతో మరోసారి చరవాణి భద్రపరిచేందుకు బహిరంగ వేలం ప్రకటించడంతో పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు 12 లక్షల 35వేలకి దక్కించుకోగా అనివార్య కారణాలతో ఆ గుత్తేదారుడికి ఆలయ అధికారులు సంబంధిత కాంట్రాక్టు ఇవ్వలేదని తెలుస్తుంది. దాన్ని రద్దు చేసి మరోసారి వేలంపాట నిర్వహించగా కేవలం 12 లక్షల 15వేలకే పాట పోగా దానిని కూడా రద్దుచేసి నాలుగో సారి వేలం నిర్వహించగా 12 లక్షల 75 వేల రూపాయలకు ఆలయంలోనే మరో కాంటాక్ట్ నిర్వహించే గుత్తేదారుడే చరవాణి కౌంటర్లు కూడా దక్కించుకున్నారని తెలుస్తుంది. మొదటిసారి నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనకు గుత్తి దారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మరల రెండోసారి నిర్వహించగా ఆలయ నిబంధనల ప్రకారం నిర్వహించిన బహిరంగ వేలం ప్రకటనతో వేలం పాటలో పాల్గొని అందరికంటే ఎక్కువగా 12 లక్షల 35 వేల రూపాయలకు పట్టణానికి చెందిన ఒక గుత్తేదారుడు టెండర్ను దక్కించుకొని రెండు లక్షల రూపాయల రుసుమును డిడి రూపంలో చెల్లించి మరో తొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు నగదు రూపంలో ఆలయ అధికారులకు చెల్లించడానికి ఈవో కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో ఆలయ అధికారులు నిబంధన ఉల్లంఘించి అట్టి వేలం ప్రకటనను రద్దు చేశారని ఈ విషయంపై సంబంధిత గుత్తేదారుడు కోర్టును ఆశ్రయించగా కేసు పెండింగ్లో ఉన్న నేపథ్యంలో నాలుగోసారి 12 లక్షల 75 వేల రూపాయలకు ప్రకటించిన వేలం పాటను గోప్యంగా ఆలయ అధికారులు ఉంచారని తెలుస్తుంది. ఇటీవల కాలంలో రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే పలు కాంట్రాక్టులు ఏదో ఒక వివాదంతో కోర్టులోకి వెళుతుండడంతో ఆలయ ప్రతిష్ట అంతకంతకు దిగజారుతుందని రామయ్య భక్తులు ఆవేదనని చెందుతున్నారు

# జిల్లా కలెక్టర్ హామీతో సమ్మె విరమించిన ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**

గత నాలుగు రోజులుగా పెండింగ్ వేతనాలు ఇవ్వాలని భద్రాచలం ఏరియా హాస్పిటల్ కార్మికులు చేస్తున్న సమ్మెను ఈరోజు డాక్టర్ ముక్కంటి వెంకటేశ్వర్లు నేతృత్వంలో డాక్టర్ల బృందం మరియు కాంట్రాక్టర్ కలసి కార్మికులతో చర్చలు జరిపి కలెక్టర్ చెప్పిన హామీతో సమ్మె విరమించడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ ముక్కంటి వెంకటేశ్వర్లు కార్మికులతో మాట్లాడుతూ వారం రోజుల్లో, రావలసిన మూడు నెలల వేతనాన్ని కలెక్టర్ గారు ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే కాంట్రాక్టర్ తో ఉన్న ఇబ్బందులు పరిష్కరిస్తామని అందువలన మీరు సమ్మెను విరమించాలని సమ్మెను కోరినారు దీనిని అంగీకరించిన కార్మికులువెంటనే పనిలోకి వెళ్ళినారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా జరుగుతున్న సమ్మె విషయాలను ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అధికారులకు కూడా తెలియజేయడం వలన అధికారులు స్పందించి ఈరోజు చర్చలకు వచ్చినారని చర్చలు కార్మికుల సమక్షంలో నాయకుల సమక్షంలో అధికారులు జరిపారని ముఖ్యంగా పెండింగ్ వేతనాలని ఒక వారం వ్యవధిలో ఇచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, జీవో ప్రకారం వేతనాలు ఇస్తామని, అలాగే భవిష్యత్తులో వేతనాలు పెండింగ్ లేకుండా నెలనెలా జీతాలు వేస్తామని, కాంట్రాక్టర్ హామీ ఇచ్చినందున మరియు ప్రస్తుతం జ్వరాల సీజన్ అయినందున డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్, ఎక్కువగా ఉన్నందున రోగులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున వారిని కూడా దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో ఈ సమ్మెను విరమించడం జరిగినదని భవిష్యత్తులో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండకపోతే మరల నిరవధిక సమ్మెకు దిగుతామని ఈ సందర్భంగా తెలియజేసినారు కావున అధికారులు వారిచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలుపరచడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసినారు ఈ చర్చల కార్యక్రమం లో ఆర్ ఎం ఓ డాక్టర్ సంతోష్ కాంట్రాక్టర్ రాంప్రసాద్, మరియు వారి సిబ్బంది సిఐటియు , ఏఐటియు సి నాయకులు ఈ నాలుగు రోజులు పూర్తి సహాయ సహకారాలు అందించిన సిపిఎం పార్టీ నాయకులు గడ్డం స్వామి, సిపిఐ నాయకులు సాధన పల్లి సతీష్, కృష్ణయ్య, యన్. నాగరాజు జి.లక్ష్మణ్ యూనియన్ బాధ్యులు రమాదేవి, నాగరాజు, రమణమ్మ, నిర్మల, గీత, వరలక్ష్మి, భవాని ,నరేందర్, కృష్ణ ,నరసింహారావు, మరియు కార్మికులందరూ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సూపర్డెంట్ రామకృష్ణకు ఘన సన్మానం

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఇతర ప్రాంతంలో ఉన్నత అవకాశాలు వచ్చినప్పటికీ భద్రాచలం ఏరియా ఆసుపత్రిలోనే విధులు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణను లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాగంటి సాయి సూర్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అభినందినీయమని అన్నారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఈ ప్రాంతంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ నీ సన్మానించడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో కూడా ఈ ప్రాంతంలోని కళాకారులను కవులను ప్రోత్సహిస్తూనే ఈ ప్రాంతంలో పనిచేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సి బాబురావు తో పాటు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# జస్టిస్ శరత్ చంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసిన రోటరీ క్లబ్ అధ్యక్షులు , ఉపాధ్యక్షులు, కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**

సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి శరత్ చంద్ర ని ఐటీసీ గెస్ట్ హౌస్ లో భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షులు ధారా బాలాజీ రావు, ఉపాధ్యక్షులు షేక్ అజీమ్, కార్యదర్శి నూకల విద్యాసాగర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన సందర్భంలో భద్రాద్రి రామున్ని దర్శించేందుకు హై కోర్ట్ జడ్జి భద్రాచలం చేరుకోగా...ఈ సందర్భంగా జడ్జి శరత్ చంద్ర ని రోటరీ క్లబ్ తరఫున శాలువతో సత్కరించారు. భద్రాచలం ప్రాంతానికి చెందిన... శరత్ చంద్ర హైకోర్టు జడ్జి కావటం, ఈ ప్రాంతానికే వన్నెతెచ్చారాని, భద్రాద్రి రాముని దీవెనలు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు

# అభాగ్యునికి 'ఆధార్'తో బాసట

### యూడాయ్ ఉన్నతాధికారల చొరవ

### చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపిన వృద్దుడు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**

కాలు విరిగి చికిత్స చేయించుకోవటానికి ఆధార్ కార్డు లేక అవస్థలు పడుతున్న ఓ అభాగ్యునికి యూడాయ్ ఉన్నతాధికారులు బాసటగా నిలిచిన సంఘటన శుక్రవారం భద్రాచలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచలంలో శిల్పినగర్ ప్రాంతంలో చెల్లూరి మల్లయ్య అనే వృద్దుడు బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తుండు. గత ఆరు నెలల క్రితం చిన్నజీయర్స్వామి మఠం వద్ద డ్రైనేజీలో పడి కాలు విరిగింది. చికిత్స చేయించుకోవటానికి ఆర్థిక స్థోమత సరిపోలేదు. ప్రభుత్వాసుపత్రికి వెళ్తే ఆరోగ్యశ్రీలో సర్జరీ చేయటానికి ఆరోగ్య శ్రీ అడిగారు. దీంతో విరిగిన కాలుతో ఆరు నెలలుగా అష్టకష్టాలు పడుతున్నాడు. ఈ క్రమంలో బిక్షాటన చేసుకుంటూ శుక్రవారం అంబేద్కర్ సెంటర్లోని చేతనా మీ సేవా వద్దకు వచ్చి తన గోడును నిర్వహకులు భూక్యా రంజిత్ నాయక్కు వెల్లడించారు. దీంతో స్పందించిన రంజిత్ యుడాయ్ ఉన్నతాధికారి చైతన్య రెడ్డిను సంప్రదించి వివరాలు పంపాడు. సత్వరమే స్పందించిన చైతన్య రెడ్డి ఆయన పేరు, ఇతర వివరాలతో ఆధార్ నెంబర్ను తెలపటంతో రంజిత్ ఉచితంగా ఆధార్ కార్డును ప్రింట్ చేసి పట్టణ ప్రముఖులు వాసిరెడ్డి రమేష్బాబు చేతుల మీదుగా అందచేశారు. ఆరు నెలలుగా పడుతున్న కష్టానికి మీ సేవ నిర్వహకులు స్పందనతో వెంటనే లభించటంతో కన్నీళ్లతో మల్లయ్య చైతన్య రెడ్డి, రంజిత్నాయక్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవా సిబ్బంది ఈశ్వర్, విజయ్, ఉపాధ్యాయులు ధారావత్ భాస్కర్, బాసు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న ఎంపీ బలరాం నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 16/ అక్షరం న్యూస్ :**



మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ పోరిక బలరాం నాయక్ శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, స్వామివారి పూజా కార్యక్రమాల్లో ఎంపీ బలరాం నాయక్ తో పాటుగా భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కూడా పాల్గొనడం జరిగింది. సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న వారిలో. మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నాయకులు తాండ్ర నరసింహారావు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,అన్నెం రామిరెడ్డి, భూక్య రంగ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దర్శి సాంబశివరావు, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చింతరెల సుధీర్, సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి, బూర్గంపాడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ,అబిద్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, తుమ్మల రాణి,ఒంగోలు దేవకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల కాంగ్రెస్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చొప్పదండి లోని అక్ష మస్జీద్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక





**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 16 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణంలో గల అక్ష మస్జీద్ కమిటీ సభ్యులను శుక్రవారం రోజున ఎకగ్రీవం గా ఎన్నుకోన్నారు. ఇందులో మస్జీద్ అధ్యక్షులు గా ఎండీ సాదుల్లా,వైస్ ప్రెసిడెంట్ గా ఎండీ అజ్గర్ అలీ,ఎండీ అహ్మద్ హుస్సేన్,ఎండీ వలీ మొహమ్మద్, ప్రధాన కార్యదర్శి గా ఎండీ ముస్తఫా, జాయింట్ కార్యదర్శి గా ఎండీ సంశుద్దీన్,ఎండీ ఫాయజ్,ఎండీ ఉబెద్, క్యాషియర్ గా ఎండీ జలీల్, ఎండీ నాసర్, పలువురిని కమిటీ సభ్యులు గా ఎన్నుకొన్నారు.

# దేశ సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ !

దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రధానికి అవగాహన లేనట్లుగా ఉంది. లేదా..కావాలనే వాటిని పట్టించుకోవడం లేదా.. అన్నది అర్థం కావడం లేదు. ప్రధాని మోడీ ఎర్రకోట వేదికగా చేసిన ప్రకటనలపై విమర్శలు ఎలా ఉన్నా.....దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రసంగంలో ప్రకటించలేదు. ఇంట్లో ఈగల మోత ..బయట పల్లకి మోత అన్న చందంగా మోడీ తీరు ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించరు. ప్రస్తావించరు. చెబితే వినరు అన్న చందంగా మోడీ పదేళ్ళ పాలన సాగింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై ప్రస్తావనా లేదు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నాయి. లక్ష్యం ఉండాల్సిందే. కానీ గత పదేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరిగింది..కొనుగోలు శక్తి పెరిగిందా లేదా అన్న చర్చ చేయడం లేదు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉత్తరాదిలో అతలాకుతలం చేసిన వరదలు, కొండచరియలు విరిగి పోవడం, మణిపూర్‌లో ఊచకోతలు, ధరల పెరుగుదల,నిరుద్యోగం, ఆర్థికమాంద్యం కోసం తీసుకునే చర్యల గురించి ప్రస్తావించ లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ఏటా మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలు కావడంలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించ బోతున్నారో కూడా చెప్పడంలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్రచికిత్స చేసే విషయాన్ని మరచి పోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగ లేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా చేయడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ధి కానరావడం లేదు.అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగం పై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి తొలినాళ్ల హామీలను ఇప్పుడు ఎక్కడా ప్రస్తావించడం లేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పడంలేదు. ఇలా సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రజలను పట్టించుకోకుండా మరోమారు ఓటేశారు. ఓ రకంగా సుతిమెత్తగా హెచ్చరించారు. సీట్ల సంఖ్య తగ్గించి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అయినా

ఆయన ఆలోచన ధోరణి మారడం లేదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్ఛేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అందుకేనేమో కొత్తగా వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ కావాలన్న ఆకాంక్షను తెలియ చేశారు. ఇలా ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం వల్ల దేశం పురోగమించదని గుర్తించడం లేదు. అవరోధాలను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకలుకు లేకుండా పోయింది. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతున్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని పాలకుల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఇలాగే ఎపి, తెలంగాణలు దారుణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయి. అయినా ఉచిత పథకాలను మానడం లేదు. పన్నులు వేయడం లేదంటూనే పరోక్షంగా పన్నులు వసూళ్లు చేస్తున్నారు. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే స్థిరమైన ప్రగతిని సాధించగలం. దిగుమతులను తగ్గిస్తూ పోతూ, ఎగుమతలుపై దృష్టి పెట్టాలి. అనవసర వస్తువులను అదేపనిగా దిగుమతి చేసుకోవడం తగ్గించాలి. ఇబ్బడిముబ్బడిగా ప్రపంచ మార్కెట్ మనపై పెత్తనం చేయకుండా చూసుకోవాలి. ఇవన్నీ మరచి ప్రకటనలతో ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎంతకాలం అయినా భారత్ పురోగతి సాధించదు. నిజానికి చిత్తశుద్ధితో సమస్య పరిష్కారినిక కృషి చేసివుంటే ఈ దశాబ్ద కాలంలో ఎంతో ప్రగతి సాధించేవాళ్లం. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరవాలి. పాలకుల కళ్లు తెరిపించేలా చేయాలి.

# మొక్కలు నాటి స్ఫూర్తిని నింపండి

## అదే భవిష్యత్ బ్యాంక్ బ్యాలెన్స్

నిజామాబాద్,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మానవ మనుగడ కొనసాగుతుందని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే నాటిన వారు వాటిని సంరక్షించాలని, కొత్తగా నాటనివారు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది మన పిల్లలకు అందించే బ్యాంక్ బ్యాలెన్స్ లాంటిదని గుర్తుంచు కోవాలన్నారు. పారిశుద్యం మనందరి బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛతను పాటించాలని అన్నారు. అంటువ్యాధులు దూరంగా ఉండాలంటే ఇది తప్పదని అన్నారు. ప్రజలందరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తమ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఇంటి వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో దేశ రాజధాని ఢిల్లీలో నివసిస్తున్న ప్రజలు నెలల తరబడి బయటకు వెళ్లని పరిస్థితులు నెలకొంటాయని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు కూడా అదే పరిస్థితి రావద్దనే ఉద్దేశంతో మనమంతా బాధ్యతగా మెలగాలని అన్నారు. అటవీ సంపదను పెంపొందించడంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంలో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. అడవులను నరకడం వల్లనే ఇవాళ అనేక అనర్థాలు వచ్చాయని అన్నారు. ఖాళీ స్థలాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని పోచారం పిలుపునిచ్చారు. అవసరమైనన్ని మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని ఒక వేళ కొరత ఏర్పడితే ప్రత్యేక నిధులను కేటాయించి మొక్కలను కొనుగోలు చేసి సరఫరా చేస్తామన్నారు. అధికంగా మొక్కలు నాటి పర్యావరణంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలన్నారు. వంద శాతం మొక్కలను నాటి త్వరగా జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకురావాలన్నారు. మహనీయుల పేరిట మొక్కలు నాటించాలన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజులు, స్మారక దినోత్సవాలు, జయంతులు, వర్ధంతులు, మహనీయుల పేర్లతో మొక్కలు నాటితే విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. అధికారులు బాధ్యతగా పని చేస్తేనే అది విజయవంతం అవుతుందన్నారు.

# వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ






## నివాళులర్పించిన ప్రముఖులు

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాద్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు.

ఈ సందర్భంగా హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయవేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.

# దేశ వ్యాప్తంగా వైద్యుల నిరసన

## అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు

## మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన

## ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం

## ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు

## హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం

**కోల్‌కతా:** కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సీజీఓ కాంప్లెక్స్ వెలుపల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు-బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది.ఇదిలా ఉంటే కోల్‌కతా ఘటనకు నిరసనగా శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. ఎమర్జెనీ వైద్య సేవలకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలందించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినట్లుగా కూడా అర్థమవుతోంది. ఆమె చాలా ఘోరంగా హింసకు గురైనట్లుగా ఘటనాస్థలిని బట్టి స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ తాత్సారం చేయడంతో కోల్‌కతా హైకోర్టు జోక్యం పుచ్చుకుని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక దర్యాప్తు బృందం.. సంఘటనాస్థలిని పరిశీలించి వెళ్లిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అల్లరిమూకలు ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఘటన జరిగిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి యాజమాన్యం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా పోలీసుల వైఫల్యంతో ఈ కేసును ఇప్పటికే సీబీఐకి అప్పగించింది హైకోర్టు. ప్రభుత్వ యాజమాన్యంలో మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ఆగస్టు 9న లేడీ డాక్టర్ దారుణంగా హత్యకు గురైంది. నైట్ డ్యూటీలో ఉన్న ఆమెపై అత్యాచారం చేసి, చంపేశారు. శుక్రవారం తెల్లవారుజామున కాలేజీ సెమినార్ హాలులో ఆమె మృతదేహం నగ్నంగా కనిపించింది. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదికలో ఆమె శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం దొరకడంతో ఇది సామూహిక అత్యాచారంగా బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టుకి తెలిపారు. ఇదిలా ఉంటే, గురువారం "రిక్లెయిమ్ ది నైట్" పేరుతో బాధితురాలికి న్యాయం జరగాలని వైద్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఆస్పత్రి ముందు నిరసన తెలిపిన సమయంలో, ఓ గుంపు ఆస్పత్రికలోకి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడింది. సాక్ష్యాలను నాశనం చేయాలనే ఉద్దేశంలో ఇలా వ్యవహరించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నారు. తాజాగా ఈ విధ్వంసంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. "ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యం" విధ్వంసానికి దారితీసిందని చెప్పింది. రాష్ట్ర పోలీసుల వైద్య సదుపాయాలను, అక్కడ పనిచేస్తున్న వైద్యుల్ని రక్షించలేకపోతే దానిని మూసేయాలంటూ బెంగాల్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముందస్తు ప్రణాళికతో జరిగిన విధ్వంసంపై మధ్యంతర నివేదిక సమర్పించాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. విధ్వంసం గురించి రాష్ట్రం తరుపున కోర్టుకు విన్నవిస్తూ.. సుమారు 7000 మంది గుంపు వచ్చిందని, ఆ సంఖ్య అకాస్మత్తుగా పెరిగిందని, తమ దగ్గర వీడియోలు ఉన్నాయని, వారు బారికేడ్లు బద్దలు కొట్టారని, టియర్ గ్యాస్ ప్రయోగించామని, 15 మంది పోలీసులకు గాయాలయ్యాయని చెప్పింది. అయితే, వారి వాదనల్ని విన్న కోర్టు.. పోలీసులకు తెలియకుండా ఈ ఘటన జరిగిందని నమ్మడం చాలా కష్టమని వ్యాఖ్యానించింది. ఇంత అస్థిరమైన అంశంపై ప్రజా నిరసనలకు ఎందుకు అనుమతి ఇచ్చారో చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం డిమాండ్ చేసింది."సాధారణంగా పోలీసులకు ఇంటెలిజెన్స్ వింగ్ ఉంటుంది%ౌ% హనుమాన్ జయంతి రోజున ఇలాంటివి జరిగాయి. 7,000 మంది గుమిగూడితే, పోలీసులకు తెలియదని నమ్మడం కష్టం." అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాదనల్ని కోర్టు తీవ్రంగా ఖండించింది. మీరు చర్యలు తీసుకుంటున్నారా..? నివారణ చర్యలు ఏమిటి..? అని కోర్టు ప్రశ్నించింది. బాధితురాలి తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య, పోలీసులు నిరసనకారుల వెనక దాక్కున్నారు అని వాదించారు. విధ్వంసం నుంచి క్రైమ్ సీన్‌ని కాపాడలేకపోయారని పోలీసులపై ఆరోపించారు. విధ్వంసానికి పాల్పడిన 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనలకు సంబంధించి అన్ని విషయాలను సీబీఐకి ఇవ్వాలని కోల్‌కతా పోలీసులను కోర్టు ఆదేశించింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్య, అత్యాచారం కేసులో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. కేసు విచారణలో జాప్యం జరగడంతో విచారణను సీబీఐకి అప్పగించింది.ఈ కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు, సీబీఐ ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను తన పరిధిలోనే ఉంచుకుంది. దర్యాప్తు సంస్థ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను కేసు విషయమై విచారించనుంది. కోల్‌కతా పోలీసుల విచారణలో సందీప్ ఘోష్ ప్రస్తావన కూడా వచ్చింది. మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై యావత్ దేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన పై దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు నిరసనలు జరుగుతున్నాయి. కేసును ఎలాగైనా ఛేదించేందుకు సిబిఐ యాక్షన్ మోడ్‌లో ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశారు. ఈ క్రూరత్వం జరిగినప్పుడు సందీప్ ఘోష్ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. నిరసనల తరువాత అతడు వేరే మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌పై గతంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. కళాశాల మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ కూడా సందీప్ ఘోష్‌పై పలు ఆరోపణలు చేశారు. తాను చాలా అవినీతిపరుడని అన్నారు. అతను విద్యార్థులను ఫెయిల్ చేసేవాడు. టెండర్ ఆర్డర్లపై 20శాతం కమీషన్ తీసుకుంటూ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో చేసే ప్రతి పనికి ఆర్జీ ట్యాక్స్ ద్వారా డబ్బులు దోచుకునేవారు.ఈ కేసులో బాధితురాలి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసింది. రెండు సిబిఐ బృందాలు గురువారం ఆర్‌జి కర్ ఆసుపత్రికి చేరుకుని నిరసన తెలుపుతున్న విద్యార్థులను, ఆసుపత్రి ప్రిన్సిపాల్ సుహృతా పాల్‌ను విచారించాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 15 మంది వాంగ్మూలాలను నమోదు చేసిన సీబీఐ, ఆ వాంగ్మూలాల ఆధారంగా సందీప్ ఘోష్‌ను సీబీఐ విచారించనుంది. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వీలైనంత త్వరగా శిక్షించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈరోజు వీధుల్లోకి రానున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేడు బెంగాల్ వీధుల్లోకి రానుంది. వచ్చే ఆదివారం నాటికి దోషులను ఉరి తీయాలని మమత అన్నారు. ఈ మేరకు ఆయన సీబీఐకి అల్టిమేటం ఇచ్చారు.

## దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం

## రూపాయి బలహీనంతో

## భారంగా విదేశీ విద్య

# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా

**ముంబై:** రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం

చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావ సరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి

వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది.భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ, సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.

# అన్నింటికీ ఆ నలుగురే

### సర్వే లీలలు ఎన్నెన్నో
### ఫోన్లు చేసి సర్వే కష్టాలు ఏకరువు పెట్టిన భూయజమానులు
### ఎవరు సర్వేచేయించుకుంటే వారికనుకూలంగా నివేదికలిస్తున్నారనే ఆరోపణలు -అర్హత లేకున్నా సర్వే చేస్తానని ముడుపులు తీసుకున్న ఓ ఉద్యోగి
### జిల్లాలో చక్రం తిప్పుతున్న సీనియర్ సర్వేయర్, అతడి బృందం
### ప్రైవేట్ సర్వేలతో వివాదాలు



**హైదరాబాద్:** దేవరకొండ డివిజన్‌లో పనిచేసే ఒక సీనియర్ సర్వేయర్, మరో ముగ్గురు సర్వేయర్లనే జిల్లా స్థాయి అధికారులు వివాదాస్పద భూములు, పంచాయితీలున్న సర్వేలకు పంపుతున్నారని, దీంతో వారు ఆడిందేఆటగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బృందాన్ని ముందుగా ఎవరు సంప్రదిస్తే, వారికే అనుకూలంగా సర్వే నివేదిక ఇస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం వారికి అనుకూలంగా ఉంటుండడంతో బాధితులు చేసేదేమీలేక అడిగినంత ఇచ్చుకొని సర్వే చేయించుకుంటున్న పరిస్థితి జిల్లాలో ఉంది. జిల్లాలో 26మంది సర్వేయర్లు, ఇద్దరు డివిజన్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. జిల్లాలో భూముల సర్వేకు ముడుపులు భారీగా వసూలు చేస్తున్న విషయం 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో శుక్రవారం ప్రచురితం కాగా, జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పలువురు రైతులు, భూయజమానులు 'ఆంధ్రజ్యోతి'కి ఫోన్ చేసి వారి ఇబ్బందులను ఏకరువు పెట్టారు. ముడుపులు తీసుకుని సర్వేలు చేయడమే గాక, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, ప్రైవేట్ సర్వేయర్లను నియమించుకొని కొలతలు వేయిస్తున్నారని వాపోయారు. ఎఫ్‌లైన్, టీపన్ల ఆధారంగా కాకుండా సర్వేకు దరఖాస్తు చేసుకున్నవారికి అనుకూలంగా హద్దురాళ్లు పాతుతుండడంతో వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రెండుపర్యాయాలు రెండు రకాల నివేదికలు.. చందూరు మండలం కొండాపురంలో ఇద్దరు రైతుల మధ్య సరిహద్దు పంచాయితీ ఉండగా, ఓ రైతు తన భూమిని తేల్చాలని సర్వేకు దరఖాస్తు చేసుకున్నాడు. మండల సర్వేయర్ కొలతలు వేసి దరఖాస్తుదారుడికి అనుకూలంగా నివేదిక ఇచ్చాడు. అది సరికాదని, తనకు అన్యాయం జరిగిందని ఇంకో రైతు జిల్లా సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకోగా, వారు అతడికి అనుకూలంగా నివేదిక ఇచ్చారు. ఇద్దరు సర్వేయర్లు రెండు రకాల నివేదికలు ఇవ్వడంతో రైతుల మధ్య వివాదం చెలరేగి పోలీసస్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. వివాదం కారణంగా ప్రస్తుతం ఆ భూమిని ఇద్దరు రైతులు సాగుచేయకుండా వదిలేశారు. ముడుపులు పుచ్చుకొని సర్వే నిర్వహించడం వల్లే వివాదం ముగియలేదని బాధితులు వాపోతున్నారు.

**కట్టంగూరు మండలంలో ముడుపులిస్తే ఇష్టారీతిన సర్వేలు**

కట్టంగూరు మండలంలోని పిట్టంపల్లికి చెందిన రెండు కుటుంబాల మధ్య భూవివాదం ఉంది. ఆరేళ్ల క్రితం ఓ కుటుంబం తమ భూమికి సరిహద్దు నిర్ణయించాలని దరఖాస్తు చేసుకోగా, అప్పటి సర్వేయర్ వారికి అనుకూలంగా ప్రత్యర్థి కుటుంబానికి చెందిన భూమిలో వీరి కొంతమేర కలిసిందని, దాన్ని విడగొట్టి సరిహద్దు నిర్ణయించడంతో పాటు, సర్టిఫికెట్ కూడా ఇచ్చాడు. అది తప్పుడు నివేదికగా పేర్కొంటూ ఇరు కుటుంబాల మధ్య వివాదం నడిచింది. అప్పట్లోనే సర్వేయర్ పెద్దమొత్తంలో ముడుపులు తీసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. రెండోవర్గం తాజాగా, తమ భూమిని నిర్ధారించాలని దరఖాస్తు చేసుకోగా, ఇటీవల బదిలీ అయిన సర్వేయర్, గత సర్వేయర్ నిర్ధారించిన హద్దులకు భిన్నంగా, పూర్వపు సరిహద్దులనే నిర్ణయించాడు. అయితే అతడు బదిలీ అవ్వడంతో నివేదిక ఇవ్వలేదు. దీంతో ఇరువర్గాల మధ్య ఈ వివాదం కొనసాగుతూనే ఉంది.

**ప్రైవేట్ వ్యక్తులకు రికార్డులిచ్చి సర్వేలు చేయిస్తున్న వైనం**

జిల్లాలో సర్వేయర్ల కొరత నెపంతో అధికారులు చేస్తున్న తప్పిదాలు రైతులకు శాపంగా మారాయి. పలుమండలాల్లో సర్వేకు దరఖాస్తుచేస్తే, సదరు సర్వేయర్ లేక ఇన్‌చార్జి సర్వేయర్ భూముల కొలత బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ప్రైవేట్ సర్వేయర్లు, ప్రభుత్వ సర్వేయర్లు కలిసి ముడుపులు ఇచ్చినవారికి అనుకూలంగా నివేదిక ఇస్తూ అందుకనుగుణంగా కొలతలు వేసి, హద్దులు నిర్ధారిస్తున్నారని దీంతో వివాదాలు చెలరేగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ప్రధానంగా భూముల విలువ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉంది.

**సర్వే చేసేందుకు అర్హత లేని ఉద్యోగి డబ్బు వసూలు**

కట్టంగూరు మండలం పందనపల్లికి చెందిన ఓ రైతు తన భూమిలో అరెకరం తక్కువగా ఉందని, సరిహద్దు భూయజమానులతో పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించగా, సర్వే చేయించుకోవాలని నిర్ణయించారు. నల్లగొండ డివిజన్ కార్యాలయంలో సర్వే విభాగంలో పనిచేసే ఓ ఉద్యోగి ఈ భూమి సర్వేకు 22 ఎకరాలకు రూ.33వేలకు ఒప్పుకున్నాడు.

# థాయిలాండ్ ప్రధానిగా పేటోంగ్టార్న్ షినవత్రా

థాయిలాండ్,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): బిలియనీర్ మాజీ ప్రధాని థాక్సిన్ షినవత్రా కుమార్తె 37 ఏళ్ల పేటోంగ్టార్న్ షినవత్రా థాయిలాండ్ తదుపరి ప్రధానిగా ఆమోదం పొందారు. తన క్యాబినెట్ కు నేర చరిత్ర కలిగిన న్యాయవాదిని నియమించినందుకు రాజ్యాంగ న్యాయస్థానం మాజీ ప్రధాని స్రేత తావిసిన్ను పదవి నుండి తొలగించిన రెండు రోజుల తరువాత ఆమె ఎంపిక జరిగింది. పేటోంగ్టార్న్ దేశంలో ఈ పదవిని అలంకరించిన అతి పిన్న వయస్కురాలు అవుతారు. ఆమె షినవత్రా ముగ్గురు పిల్లలలో చిన్నది. అలాగే షినవత్రా కుటుంబంలో ప్రధాన మంత్రి అయిన నాల్గవ సభ్యురాలు. షినవత్రా బావమరిది సోమ్చాయ్ వాంగ్సావత్ 2008లో క్లుప్తంగా ఈ పదవిని నిర్వహించారు. ఆమె సోదరి యింగ్లక్ షినవత్రా 2011 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా పనిచేశారు. సోమ్చాయ్, యింగ్లక్ ఇద్దరూ కోర్టు తీర్పుల ద్వారా పదవి నుండి తొలగించబడ్డారు. అయితే, పేటోంగ్టార్న్ తండ్రి 2006 లో తిరుగుబాటు ద్వారా తొలగించబడ్డాడు.. గత సంవత్సరం బహిష్కరణ తర్వాత థాయిలాండ్ కు తిరిగి వచ్చాడు. థాయిలాండ్ లోని ప్రతిష్టాత్మక పాఠశాలల్లో, యునైటెడ్ కింగ్డమ్లోని ఒక విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె రాజకీయాల్లోకి రాకముందు షినవత్రా కుటుంబం రెండె హోటల్ సంస్థలో పనిచేశారు. ఆమె 2021 లో ఫియు థాయ్ లో చేరారు. ఇంకా ఎన్నికలకు ముందు పార్టీ ముగ్గురు ప్రధాన మంత్రి అభ్యర్థులలో ఒకరిగా ఎంపికైన తరువాత అక్టోబర్ 2023 లో పార్టీ నాయకురాలిగా నియమితులయ్యారు. పేటోంగ్టార్న్ ప్రచారంలో ఉన్నప్పుడు, ఆమె తన కుటుంబ సంబంధాలను అంగీకరించింది. కానీ., ఆమె తన తండ్రి ఏజెంట్ కంటే ఎక్కువ అని వాదించింది.ఇది నా తండ్రి నీడ కాదు. నేను ఎల్లప్పుడూ.. ఎప్పటికీ నా తండ్రి కుమార్తెనే. కానీ., నాకు నా స్వంత నిర్ణయాలు ఉన్నాయి అని ఆమె ఒక విలేఖరికి చెప్పారు. ఫియు థాయ్ అలాగే దాని పూర్వీకులు 2001 నుండి ప్రతి జాతీయ ఎన్నికలలో గెలిచారు. 2023లో సంస్కరణవాద మూవ్ ఫార్వర్డ్ చేతిలో ఓడిపోయారు. ఏదేమైనా మునుపటి సెనేట్, సైన్యం నియమించిన సంస్థ అధికారాన్ని చేపట్టకుండా మూవ్ ఫార్వర్డ్ నిలిపివేసిన తరువాత ప్రభుత్వానికి అవకాశం ఇవ్వబడింది.

# రష్యాలోని సుడ్జా నగరం ఉక్రెయిన్ సైన్యం స్వాధీనం

**సుడ్జా:** ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధంలో ఉక్రెయిన్ వైపు నుండి ఓ నిర్ణయాత్మక చర్య కనిపిస్తుంది. ఇప్పుడు రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోని సుడ్జా నగరాన్ని ఉక్రెయిన్ స్వాధీనం చేసుకుంది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ స్వయంగా ప్రకటించారు. ఉక్రెయిన్ సైన్యం రష్యాలోకి 35 కిలోమీటర్లు చొచ్చుకుపోయిందని, గత 10 రోజుల్లో 82 రష్యన్ గ్రామాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. రష్యాలోని పశ్చిమ కుర్స్క్‌లో ఉక్రెయిన్ తన స్వంత సైనిక కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసుకుంది. ఇక్కడి నుంచి రష్యాపై దాడులు కొనసాగిస్తున్నాయని ఉక్రెయిన్ టాప్ కమాండర్ ఒలెక్సాండర్ సిర్స్కీ తెలిపారు. ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న ప్రాంతంలో ఈ కార్యాలయాన్ని నిర్మించినట్లు జనరల్ సిర్స్కీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సిర్స్కీ ప్రకారం, ఈ కార్యాలయం శాంతిభద్రతలను నిర్వహిస్తుంది. అలాగే ప్రజల తక్షణ అవసరాలను తీరుస్తుంది. సుడ్జా పట్టణం ఉక్రెయిన్ సరిహద్దు నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. రష్యాకు ఇక్కడ గ్యాస్ పైప్‌లైన్ స్టేషన్ ఉంది,. దాని నుండి యూరోపియన్ దేశాలకు గ్యాస్ సరఫరా చేస్తుంది. 2023లో ఐరోపాకు పంపిన రష్యా సహజవాయువులో సగం ఇక్కడి గుండా వెళ్లాల్సి ఉంది. యూరోపియన్ యూనియన్ (%జుఖ%) యొక్క మొత్తం గ్యాస్ వినియోగంలో 5 శాతం కూడా ఇక్కడ నుండి వెళుతుంది. అటువంటి పరిస్థితిలో ఉక్రేనియన్ ఆక్రమణ కారణంగా గ్యాస్ సరఫరా ప్రభావితం కావడం ఖాయం. జనరల్ సిర్స్కీ ప్రకారం, ఉక్రేనియన్ దళాలు 82 స్థావరాలతో సహా 1,150 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాయి. ఆగస్ట్ 14 న ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద దాడిలో ఉక్రేనియన్ డ్రోన్లు 4 రష్యన్ ఎయిర్‌ఫీల్డ్ లను లక్ష్యంగా చేసుకున్నాయి. దాడి నైరుతి ప్రాంతాలైన కుర్స్క్, వొరోనెజ్, నిజ్నీ నొవ్‌గోరోడ్ లోని నాలుగు లక్ష్యాలను లక్ష్యంగా చేసుకుంది.

# టీవీ రంగంలో రూ.4,286 కోట్ల ఒప్పందం.. రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా




దిల్లీ: భారత టీవీ వ్యాపారంలో తమకున్న వాటాలను రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది.ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు.. వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది.వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాలను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని యూఎస్ ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50 శాతానికి పైగా పెరిగి రూ.2,881 వద్ద ట్రేడవుతోంది.ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం తెలిసిందే. పలు భాషల్లో 120 టీవీ ఛానళ్లు (కలర్స్, స్టార్ ప్లస్, స్టార్ గోల్డ్ లాంటి వినోద ఛానళ్లుబీ స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్ 18 లాంటి క్రీడా ఛానళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు (జియో సినిమా, హాట్‌స్టార్), దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుంద'ని ఇరుసంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా (8.5 బిలియన్ డాలర్లు) ఉండొచ్చని అంచనా వేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.

# 7 నిమిషాల మీటింగ్ పెట్టి.. లేఆఫ్‌లు ప్రకటించిన ఐబీఎం




టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు.. ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీ లేఆఫ్ లు మొదలుపెట్టాయి.తాజాగా టెక్ దిగ్గజం ఐబీఎం తమ సంస్థలో కొంతమందికి ఉద్వాసన పలికింది. మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డివిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది.అయితే, కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబీఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జొనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి.. మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నమని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్నదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబీఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు.కాగా.. రానున్న ఏళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృతిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సీఈఓ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. "రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం" అని ఆయన ప్రకటించారు. ఐబీఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది.ఐబీఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ ఏడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకు పైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.

## సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసు నిందితుడి విడుదల

**న్యూఢిల్లీ:** బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కన్నుమూసి కొన్ని సంవత్సరాలు గడిచాయి. అయితే ఇప్పటికీ అతని మరణాన్ని చాలా మంది జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి తోడు సుశాంత్ ది హత్యా? ఆత్మహత్యా? అన్నది ఇప్పటివరకు సస్పెన్స్ గానే ఉంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా ఈ నటుడి మరణంపై ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. హీరో మరణానికి కారణమైన డ్రగ్స్ కేసులో నిందితుడిగా ఉన్న ఆస్ట్రేలియా వ్యక్తిని కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. అతను తప్పు చేశాడని చెప్పడానికి సరైన పత్రాలు లేనందున కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ జూన్ 2020లో మరణించారు. ముంబైలోని తన ఫ్లాట్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఇది హత్య అని పలువురు ఆరోపించారు. పోలీసులు దీనిని హై ప్రొఫైల్ కేసుగా పరిగణించారు. సుశాంత్ మరణంలో డ్రగ్స్ పాత్ర కూడా ఉందని పసిగట్టారు. దీంతో ఈ కేసును నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు విచారణ ప్రారంభించింది. ఇందులో బార్టెల్స్ అనే ఆస్ట్రేలియన్ అరెస్టయ్యాడు. 2020 నవంబర్ లో నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డ్ బరాటెల్స్ బార్టెల్స్ ను అరెస్టు చేసింది. అయితే కేసును విచారించిన ప్రత్యేక న్యాయమూర్తి మహేశ్ జాధవన్.. బార్టెల్స్ పాత్రకు సంబంధించిన సరైన ఆధరాలు, రికార్డుల లేవని అభిప్రాయపడ్డారు. 'బారాటేల్స్ నేరస్థుడని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు లేవు, దీంతో వారిని విడుదల చేస్తున్నాం. ఈ ఉత్తర్వు లు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసుపై ఎలాంటి ప్రభావం చూపవు' అని న్యాయ మూర్తి తీర్పులో పేర్కొన్నారు.ప్రస్తుతం సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ కేసును సీబీఐ విచారిస్తోంది. ఇది హత్యగా అనుమానిస్తున్నారు. జూన్ 13న సుశాంత్ కన్నుమూశారు. ఆత్మహత్య చేసుకున్నారా లేక హత్య చేశారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాయ్ పో చె, శుద్ధ్ దేశీ రొమాన్స్, పీకే, ఎం.ఎస్.ధోని: ది అంటోల్డ్ స్టోరీ, రాబ్తా, వెల్కమ్ టు న్యూ యార్క్, కేదార్నాథ్, సొంచిరియా, చిచోరే, డ్రైవ్, దిల్ బెచారా వంటి హిట్ ల్లో నటించాడు సుశాంత్ సింగ్ రాజ్ పుత్. తన ట్యాలెంట్ తో ఇండస్ట్రీలో ఎన్నో కలలు అధిరోహిస్తాడనుకున్న సుశాంత్ అనూహ్యంగా ఈ లోకాన్నే విడిచి పెట్టి వెళ్లిపోయాడు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ బోగస్
## మాజీ మంత్రి జోగు రామన్న

**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ బోగస్ అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆయన ఆదిలాబాద్‌లో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. 59 లక్షల మంది రైతులు ఉంటే కేవలం 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, రైతులకు దగా చేసిన సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు దగా, మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలని, రాష్ట్ర మొత్తం మీద కేవలం 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు జోగు రామన్న. మిగతా రైతుల సంగతేంటో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట ఒక సంవత్సరానికి 15 వేల కోట్ల రూపాయలను రైతులకు అందజేసిందని ఆయన వెల్లడించారు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా రైతులను ఇలా పచ్చిగా మోసం చేయలేదని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా.. సీఎం రేవంత్ రెడ్డికి రైతులను మోసం చేసినందుకు నోబెల్ ప్రైజ్ ఇచ్చిన తక్కువే అని, ఇప్పటికే మొదటి విడత రెండో విడత రుణమాఫీ జరుగక వేలాదిమంది రైతులు బ్యాంకుల చుట్టూ కలెక్టర్ కార్యాలయం చుట్టూ వ్యవసాయ శాఖ కార్యాలయ చుట్టూ తిరుగుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఇక మూడో విడత రుణమాఫీ దేవుడెరుగు అని, రుణమాఫీ విషయంలో రైతులతో నేరుగా మాట్లాడే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే అదిలాబాదులో ఏ గ్రామానికి అయినా వచ్చి మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పై రైతులతో చర్చించాలి. తప్పులు తడకగా రుణమాఫీలో రైతుల లిస్టు అని, అసలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారులు, ప్రభుత్వం, పని చేస్తుందా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఇచ్చిన హామీపై ఇచ్చిన మాట పై నిలబడని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై నోరు పారేసుకుని జనంలో నవ్వుల పాలవుతున్నారని జోగు రామన్న మండిపడ్డారు.

# రాహుల్‌కు ద్వంద్వ పౌరసత్వం

## ఢిల్లీ హైకోర్టులో సుబ్రమణ్యస్వామి కేసు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పౌరసత్వం విషయంలో భాజపా సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఆయన పౌరసత్వాన్ని రద్దు చేసేలా కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇదే విషయమై తాను గతంలో చేసిన ఫిర్యాదు స్థితిని తెలియజేసేలా హోంశాఖకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సుబ్రహ్మణ్య స్వామి తరఫున అడ్వొకేట్ సత్యా సబర్వాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే వారం ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. యూకేలో రిజిస్టరైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు సుబ్రహ్మణ్య స్వామి తెలిపారు. ఇదే విషయమై 2019లో కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు. అలా కలిగి ఉంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 9, భారతీయ పౌర చట్టం, 1955ని ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నారు. దీనిపై పలుమార్లు హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాసినా ఫలితం లేదని పేర్కొన్నారు.

## కేసీ వేణు గోపాల్ నేతృత్వంలో ప్రజాపద్దుల కమిటీ
## ప్రకటన జారీ చేసిన స్పీకర్ ఓంబిర్లా

**న్యూఢిల్లీ:** పార్లమెంటులో ప్రజాపద్దుల సంఘాన్ని ఏర్పాటు చేస్తూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ప్రకటన జారీ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణు గోపాల్ నేతృత్వంలో ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఈ కమిటీ ఆడిట్ నిర్వహిస్తుంది. లోక్ సభ, రాజ్యసభ నుంచి 29 మంది సభ్యులు ఇందులో ఉంటారు. నలుగురు తెలుగు ఎంపీలకు సైతం కమిటీలో చోటు దక్కింది. లోక్‌సభ నుంచి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, టీడీపీ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జనసేన ఎంపీ బాలశౌరి, రాజ్యసభ నుంచి బీజేపీ సభ్యుడు డా.లక్ష్మణ్‌లకు చోటు దక్కింది. 2025 ఏప్రిల్ 30 వరకు ఈ కమిటీకి గడువు ఉంటుంది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అనేది పార్లమెంటు.. ప్రభుత్వ ఆదాయ, వ్యయాలను ఆడిట్ చేసే ఉద్దేశంతో ఎంపిక చేసిన సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన ఓ సభ్యుడు ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ భారత పార్లమెంటు మూడు ఆర్థిక స్టాండింగ్ కమిటీలలో ఒకటి. పార్లమెంటు సమక్షంలో వివిధ పనులకు మంజూరైన నిధులు సరైన పద్ధతిలో ఖర్చు చేశారా? లేదా? అని మానిటర్ చేయడం పీఏసీ పని. కంఎ÷-టోల్రర్, ఆడిటర్ జనరల్ (అంఉ) నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత ఈ కమిటీ పరిశీలిస్తుంది. పీఏసీని 1921లో రూపొందించారు. ఇందులో 29 మంది సభ్యులు ఉంటారు. కమిటీ ఛైర్‌పర్సన్‌ని లోక్ సభ స్పీకర్ నియమిస్తారు. ఇందులోని సభ్యుల పదవీ కాలం ఒక ఏడాది. 18వ లోక్‌సభలో కాంగ్రెస్ రెండో అతిపెద్ద పార్టీగా అవతరించడంతో పీఏసీకి నాయకత్వం వహించే అర్హత పొందింది. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అధీర్ రంజన్ చౌదరి 2019 జులై నుంచి పీఏసీ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. తాజాగా అదే పార్టీకి చెందిన సీనియర్ నేత కేసీ వేణుగోపాల్‌ని ఛైర్మన్‌గా నియమిస్తూ లోక్‌సభ స్పీకర్ ఆమోదం తెలిపారు.

## ఇస్రో బృందానికి కేటీఆర్ శుభాకాంక్షలు



**హైదరాబాద్:** శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ వాహన నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. మొత్తం 17 నిమిషాల పాటు ఈ ప్రయోగం సాగింది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్(ఈవోఐఆర్) పేలోడ్ మిడ్ -వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రో బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## నేడు పెద్దపల్లిలో 24 గంటలు వైద్య సేవలు బంద్



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 16 అక్షరం న్యూస్:** కలకత్తాలో మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపులో భాగంగా పెద్దపల్లిలో శనివారం వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు పెద్దపల్లి ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ ప్రణీత్ తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 17న శనివారం ఉదయం 6గంటల నుండి 18 ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు తమ సేవలు బంద్ చేస్తున్నామని పేర్కొన్నారు. డాక్టర్లపై జరుగుతున్న దాడులకు నిరసనగా తాము శాంతియుతంగా చేసే బంద్ కు ప్రజలు, పేషెంట్లు సహకరించాలని కోరారు. సమావేశంలో డాక్టర్ టి. వెంకటేశ్వర్ రావు, డా. మల్లేశం, డా. రాజేష్, డా.వెంకటేశ్వర్లు, డా. స్వరూప్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 17 నుంచి ఆన్ లైన్ ద్వారా ఇసుక బుకింగ్

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరాకు చర్యలు**
**- పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలకు సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరా**
**- బుకింగ్ చేసిన 48 గంటల లోగా ఇసుక సరఫరా**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -16 అక్షరం న్యూస్:** సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరాకు ఆన్ లైన్ బుకింగ్ ప్రక్రియ ఆగస్టు 17 నుంచి ప్రారంభమవు తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీరుకుల్ల, గట్టెపల్లి ఇసుక రీచ్ ల నుండి సాండ్ టాక్సీ (మన ఇసుక వాహనం) విధానాన్ని ప్రారంభిస్తున్నామని, మన జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలకు సాండ్ టాక్సీ ద్వారా ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, ధర్మారం, జూలపల్లి , ఎలిగేడు, ఓదెల మండలాల ప్రజలు ఇసుక సరఫరా కోసం ఆగస్టు 17 నుంచి ఆన్ లైన్ %ళ్రీజూం:7/స్రఎఱజ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకోవాలని, ఇసుక బుక్ చేసిన 48 గంటల లోగా డెలివరీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. టన్ ఇసుక సరఫరా కోసం ఓదెల మండలానికి 1900 రూపాయలు, కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి 1900 రూపాయలు, పెద్దపల్లి మండలం సబితం గ్రామానికి 2100 రూపాయలు, జూలపల్లి మండలానికి 2100 రూపాయలు, ధర్మారం మండలానికి 2100 రూపాయలు, పెద్దపల్లి మండలానికి 1750 రూపాయలు,ఎలిగేడు మండలానికి 1750 రూపాయలు, సుల్తానాబాద్ మండలానికి 1100 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. మన ఇసుక వాహనం వెబ్ సైట్ లో బుకింగ్ చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం నుంచి ఇసుక డెలివరీ ప్రారంభిస్తామని తెలిపారు. మన ఇసుక వాహనం కాల్ సెంటర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఏర్పాటు చేశామని, ఇసుక బుకింగ్ లో ఇబ్బందులు ఎదురైతే కాల్ సెంటర్ నెంబర్ 08728-223310, 08728-223318 ఫోన్ నెంబర్ లో నందు సంప్రదించాలని , ఇతర ముఖ్య సమాచారం కోసం ఇంచార్జి అధికారి కే.శ్రీనివాస్ 9515977538 నంబర్ నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రక్తదానం చేయటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావు

**- 50వ సారి రక్తదానం చేసిన ఆనంద్ అగర్వాల్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.16/ అక్షరం న్యూస్‌బీ:** కొత్తగూడెం పట్టణానికి చెందిన ఆనంద్ అగర్వాల్ అనే యువకుడు 50 సార్లు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. ఇప్పటివరకు 49 సార్లు రక్తదానం చేసిన ఆనంద్ అగర్వాల్ శుక్రవారం 50వ సారి రక్తదానం చేసి అందరి అభినందనలు అందుకుంటున్నాడు. 50 సార్లు రక్తదానం చేసి ఎంతో మంది యువకులకు ఆనంద్ అగర్వాల్ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశంగా, సామాజిక దృక్పథంగా భావించాలన్నారు. సకాలంలో రక్తం అందుబాటులో లేక శస్త్ర చికిత్సల సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుందని దీని కారణంగా ప్రాణనష్టం సంభవిస్తోందని అన్నారు. వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ రక్తాన్ని మాత్రం కృత్రిమంగా తయారు చేయలేకపోయారని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడినవారు అవుతారని అన్నారు. 18 ఏండ్లు నిండిన ఆరోగ్యవంతులెవరైనా రక్తదానం చేసేందుకు అర్హులని, ఒకసారి రక్తదానం ఇచ్చిన తర్వాత తిరిగి మూన్నెళ్ల వరకు ఇవ్వొద్దని తెలిపారు. రక్తదానం చేయటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని పేర్కొన్నారు. రక్తదానం అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహన మరింత పెరగాల్సిన అవసరముందన్నారు. ఆ బాధ్యత విద్యార్థులు, యువత తీసుకోవాలన్నారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న వారికి తరచూ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. కాబట్టి రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.

## ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలు అందుకున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.16/ న్యూస్ బీ ఆగస్టు.15 స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రగతి మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లోని వివిధ విభాగాల్లో ఉత్తమ వైద్య ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న ప్రజారోగ్య కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేస్తున్న అధికారులను గుర్తించి వారికి ఉత్తమ ఉద్యోగుల జాబితాలో గుర్తించి వారికి ఐటిడిఏ పిఓ చేతుల మీద ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్న వారిలో డి.ఎం.హెచ్. ఓ ఉద్యోగులు శ్రీధర్ మణికంఠ ,కె.నిఖిత మరియు ఎం.సాయి కళ్యాణ్ మెడికల్ ఆఫీసర్, సరస్వతి స్టాఫ్ నర్స్, వేణుమాధవ్ ఫార్మసీస్ట్, కమల కుమారి ఏ.ఎన్.ఎం ,సమంత ఆశ వర్కర్ తదితరులు ఉన్నారు.



# అక్రమ పద్ధతుల్లో అనుమతులు ఇస్తున్న కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

**- అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధి కుమ్మక్కై అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారు....**
**- బస్ స్టాండ్ సమీపంలో బహుళ అంతస్తు నిబంధనలకు విరుద్ధం....**
**- తీసుకున్న అనుమతికి చేస్తున్న నిర్మాణానికి పొంతన లేదు...**
**- స్థానిక మున్సిపల్ కమీషనర్ పాత్రపై తక్షణమే విచారణ జరిపించాలి విలేకరుల సమావేశంలో బీఎస్పీ ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.16/ అక్షరం న్యూస్ :** సామాన్య ప్రజలు చిన్న పొరపాటు చేస్తే సవాలక్ష కండీషన్లు పెట్టి వెంటాడి వేధించే అధికారులు బడా బాబులు ఎంత పెద్ద తప్పు చేసినా మిన్న కుండి పోతున్నారని, డబ్బు ఉన్న వాడికే చట్టం ఒక చుట్టం అనే నానుడిని నిజం చేస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మండిపడ్డారు. శుక్రవారం బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధి లోనీ బస్ స్టాండ్ సమీపంలో మధురబస్తీలో ఓ వ్యక్తి బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టారని, ఐతే దరఖాస్తులో కేవలం 176 గజాలకు మాత్రమే అనుమతి తీసుకుని సుమారు 475 గజాల్లో నిర్మాణం చేపట్టారని వివరించారు. ఇంటి నెంబర్లు 9-1-148, 9-1-149, 9-1-150,9-1-151 అప్లై చేయగా మున్సిపల్ అధికారులు మాత్రం 176 గజాలకు అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. జాతీయ రహదారికి పక్కనే ఉండడంతో సైడ్ కాలువల కోసం 20 అడుగులు(6మీటర్లు), బిల్డింగ్ మూడు వైపులా 7 అడుగులు(2మీటర్లు) సెట్ బ్యాక్ తీసుకొని నిర్మాణం చేయాలనే నిబంధనను సైతం తూట్లు పొడిచారని ఆరోపించారు. రాజకీయ పలుకుబడి ఉపయోగించి అక్రమ సెల్లార్ నిర్మాణం జరుగుతుందని ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదు చేశామని, జూన్ 10న, 20న రెండు సార్లు తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధి కుమ్మక్కై ఈ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక మున్సిపల్ కమీషనర్ పాత్రపై తక్షణమే విచారణ జరిపించి,అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు.లేదంటే తమ పార్టీ ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, వంగా రవిశంకర్, తడికమళ్ళ దిలీప్, నవతన్, మురళీ తదితరుల పాల్గొన్నారు.

# ధరణిలో జరిగిన లోపాలు... కొత్త చట్టంలో పునరావృతం కాకూడదు



**- టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు**
**- రాష్ట్రంలో సమగ్రంగా భూములన్నీ రీ సర్వే చేయాలి...**
**- రైతుసంఘాల నేతల డిమాండ్!**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.16/ అక్షరం న్యూస్ :** తెలంగాణా రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ రోజు శేషగిరి భవన్ లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రెవెన్యూ ముసాయిదా బిల్లుపై రైతుసంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు ముత్యాల విశ్వనాథం, ఎపురి బ్రహ్మం, అన్నవరపు సత్యనారాయణ, కనగాల అనంతరాములు, పూక్లా నాయక్ లు మాట్లాడుతూ గతంలో 2020 లో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కొత్త రెవిన్యూ బిల్లు లో ఎటువంటి లోపాలు లేకుండా పటిష్టంగా రాష్ట్ర రైతాంగానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రూపొందించాలని నేతలు అభిప్రాయపడ్డారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సమగ్రంగా భూములన్నీ రీ సర్వే చేసి రైతుల భూములన్నింటినీ రికార్డుల్లోకి ఎక్కించాలని, గతంలో సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం దాదాపు తొమ్మిదిన్నర లక్షల మంది రైతులు దరఖాస్తులు చేసి ఉన్నారని ,అలాగే ఎవరైనా అప్పుడు చేసుకో లేకపోతే మరల వారికి సాదా బై నామాపై భూముల క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని, అదేవిధంగాభూమి సాగు చేసుకున్నటువంటి పేద చిన్నసన్నకారు రైతుల పేర్లు రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కించి వారందరికీ పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని , అదే విధంగా ఏజెన్సీలో పోడు సాగు చేసుకుంటున్నటువంటి వేలాది మంది రైతులకు ఇంకా పట్టాల మంజూరు కాలేదని, తక్షణమే వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని, జంగు సిపాయిలు భూములు భూదాన్ భూములు ,దేవాదాయ శాఖ భూములు తరతరాలుగా సాగు చేసుకుంటున్నటువంటి నిరుపేద రైతులకు వారి పేర్లు రెవెన్యూ రికార్డుల లో ఎక్కించి పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా చట్టంలో రూప కల్పన చేయాలని, అదేవిధంగా గ్రామాల్లో ఆబాదీ గ్రామ కంఠం భూములన్ని ఎవరి ఆధీనంలో ఉంటే వారికి రెవెన్యూ రికార్డుల్లో వారి పేర్లు ఎక్కించి వారికి హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు ప్రతి కమతానికి భూదాన్ కార్డులు మంజూరు చేసి, వారికి వ్యవసాయ రుణాలు సులభంగా మంజూరయ్యేలా కొత్త రెవెన్యూ చట్టంలో మార్పులు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నేతలు సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, కొమరి హనుమంతరావు, కమటం సురేష్, పద్దం విజయలక్ష్మి, వాడే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవ ద్వారా సేవ నిరతిని చాటుకోవాలి

**- లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జాన్ బన్నీ**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 16:** సమాజ హితమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల పరంపర కొనసాగుతుందని లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ కొత్తపల్లి జాన్ బన్నీ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంమండల కేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో నిర్వహించారు. లైన్స్ క్లబ్ అఫ్ రఘునాథపల్లి స్టేషన్ నూతన అధ్యక్షులుగా కందుల అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి కరీంకొండ ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ల రాజు గౌడ్ లతో సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ సుధాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా జాన్ బన్నీ మాట్లాడుతూ.... సమాజంలోని అట్టడుగు వర్గాలకు లయన్స్ క్లబ్ అఫ్ రఘునాథపల్లి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయన్నారు. ముఖ్యంగా అందత్వ నివారణే లక్షంగా ఉచిత మధుమేహ పరీక్షలు,అన్నదాన కార్యక్రమాలు క్లబ్ సభ్యుల వివాహ, జన్మదిన కార్యక్రమాల సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గవర్నర్ కన్న పరుశరాములు,జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సయ్యద్ హాబీబ్, రీజియన్ చైర్మన్ మర్కాల యాదిరెడ్డి, జోనల్ చేర్మెన్ కూరెళ్ల ఉపేందర్ గుప్తా, మాజీ అధ్యకులు పండి శంకర్ రెడ్డి, మంచోజు లక్ష్మీనారాయణ, ఎండీ .రహీం, ట్రెస్సా రెడ్డి, కూరెళ్ళి వేదకుమార్, కూరెళ్ళి రేణుక,చింతకింది అశోక్దు,ద్దిల్ల రాజేందర్, కడారి శ్రీనివాస్, తాటి రవి, కరీంకొ%శీ%డ కృష్ణ కుమార్, దుబ్బాక అనిల్, వాయినాల సురేష్, ఇమ్మాడిశెట్టి కర్ణాకర్,మార్కాల మహేందేర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మహిళల కుట్టు మిషన్లు తక్షణమే పంపిణీ చేయాలి

**- లబ్ధిదారులకు కుట్టు మిషన్లు నెలల గడుస్తున్నా ఎందుకు పంపిణీ చేయడం లేదు....?**
**- పంపిణీ చేయకపోతే కుట్టుమిషన్లకు ఎంపికైన మహిళలతో ఆందోళన చేపడుతాం సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఆగస్టు.16/ అక్షరం న్యూస్:** జిల్లాలో నెలలు గడుస్తున్నప్పటికీ మహిళల కుట్టు మిషన్లు పంపిణీ చేయడానికి అధికారులు చొరవ చూపడం లేదని సేవ్ కొత్తగూడెం సేవ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ఆరోపించారు. ప్రతి నియోజకవర్గానికి 100 చొప్పున కేటాయించిన కుట్టు మిషన్లు ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. పినపాక నియోజకవర్గం మినహా ఇతర ఏ నియోజకవర్గంలో పంపిణీ జరగలేదని ఆయన అన్నారు. కుట్టు మిషన్ల కోసం మహిళలు వెయ్యి కండ్లతో ఎదురుచూస్తున్నారని, తక్షణమే పంపిణీ చేయకపోతే కుట్టుమిషన్లకు ఎంపికైన మహిళలతో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.



## మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 16 (అక్షరం న్యూస్):** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కించపరుస్తూ కేటీఆర్ వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ తిమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నుస్తులాపూర్ చౌరస్తా లో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరెపల్లి రమణా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే బీఆర్ఎస్ నేత కేటీఆర్ కించపరిచేలా మాట్లాడడం సరికాదన్నారు. మహిళలను అవమానించేలా మాట్లాడడంపై మండిపడ్డారు. ఉచిత బస్సులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది వృధా అని అందులో మహిళలు పబ్బు, డాన్సులు చేసేలా పనికిస్తాయి తప్ప ప్రజలకు పని చేయావని అహంకారంగా మాట్లాడడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని అన్నారు. కేటీఆర్ మహిళ లోకానికి క్షమాపణ చెప్పాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే మహిళకు గౌరవంగా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం ఇవ్వడంతో పాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నందుకే ఓర్వలేక కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ నిరసనలో తిమ్మాపూర్ మండల శాఖ, గ్రామశాఖలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌ను సందర్శించిన వైద్యాధికారి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) ఆగస్టు 16 :** మండల కేంద్రంలో బాలికల హాస్టల్ ను మండల వైద్య అధికారి కమల్ హసన్ శుక్రవారం సందర్శించి హాస్టల్లో పిల్లల ఆరోగ్యం పరీక్షించి అవసరమైన మందులు అందించడం జరిగింది, సందర్భంగా డాక్టర్ కమల్ హసన్ మాట్లాడుతూ హాస్టల్ లో ని బాలికలకు ప్రతి మూడు నెలలకోసారి ఉచితంగా మందులు అందించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రమీల,హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్ రెడ్డి పందరి,సంధ్యారాణి తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎన్టిపిసిలో వ్యాపార సంస్థల బంద్



**జ్యోతి నగర్. ఆగస్టు 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులపై హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం రోజు తలపెట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఎన్ టి పి సి పరిధిలోని వ్యాపార వాణిజ్య సంస్థలు ఉదయం నుండి సాయంత్రం వరకు బందు పాటించాయి. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు మిట్టపల్లి సతీష్ కుమార్ బండి అనిల్ బండి తిరుపతి రావికంటి ప్రసాద్ సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు

## యస్.బి.ఐ.టి. విద్యార్థికి జిల్లా కలెక్టర్ ప్రశంసలు..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 16 (అక్షరంన్యూస్):** సమాజంలో విప్లవాత్మక మార్పులన్నీ సృజనాత్మకతతోనే సాధ్యమయ్యాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన "ఇంటింటా ఇన్నోవేటర్" కార్యక్రమంలో తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి శివకౌషిక్ ఆలోచనకు కలెక్టర్ ముజామిల్ ఖాన్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారని వారు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తమ విద్యార్థి శివకౌషిక్ ప్రశంసలు పొందటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆలోచనలను ఆహ్వానించగా శివకౌషిక్ పంపిన ప్రతిపాదన ఎంపిక అయిందని వారు తెలిపారు. తెలంగాణా స్టేట్ ఇన్నోవేషన్ సెల్ వారి ఆధ్వర్యంలో సమాజానికి ప్రయేజనకర ఆలోచనలను ఆహ్వానించిందని తద్వారా ఎంపికైన సృజనాత్మక ఆలోచనలకు తుది రూపును అందిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటుగా సమాజం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, తద్వారా సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యతను కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ప్రశంసలు అందుకున్న విద్యార్థి శివకౌషిక్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలోకళాశాల ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జ్ డా" యన్. శ్రీనివాసరావు, డా" స్ఫూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూలీ భరోసా కింద ప్రతి నెల గౌరవ వేతనం రూ. 10,000 ఇవ్వాలి

**- వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా పథకం ఏర్పాటు చెయ్యాలి.....**
**- కూలీల సంక్షేమం పాలకులకు పట్టవా? బికె.ఎం.యు రాష్ట్ర అధ్యక్షులు :కలకోట కాంతయ్య.**
**- ఉపాది హామీపథకం కూలిలకు రోజు కు రూ.500 ఇవ్వాలి సీపీఐ జిల్లా కార్యదర్శి బీఎస్. కె. సాబీర్ పాషా**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.16/ అక్షరం న్యూస్:** వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా పథకం ఏర్పాటు చేయాలని, బికె.ఎం.యు రాష్ట్ర అధ్యక్షులు కలకోట కాంతయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘము జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వీసంశెట్టి పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కూలి భరోసా కింద ప్రతినెల రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీల సంక్షేమం పాలకులకు పట్టదా అని ప్రశ్నించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పల్లెల్లో పని చేస్తున్న వ్యవసాయ కూలీలకు రోజుకు 500 రూపాయల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బికె.ఎం.యు రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, రాష్ట్ర బికె.ఎం.యు నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, బికె.ఎం.యు జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య, ఎస్.డి. సలీమ్, అలవాల సీతరాంరెడ్డి, గుగులోత్ రాంచందర్, బండి నాగేశ్వరావు, పేరాల శ్రీనివాస్, బానోత్ గోవింద్, ఊకే నారాయణ,జి. రామకృష్ణ, సుంకేపాక ధర్మ, బొర్రా కేశవలు, దారా శ్రీనివాస్, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

# పీవీకే 5మైన్ మేనేజర్‌కు స్వాగతం పలికిన ఐఎన్టీయుసి నాయకులు

**- పీవీకే 5 ఘనీలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి మేనేజర్ :శ్యామ్ ప్రసాద్**



**భద్రాద్రి జిల్లా /మంచుపల్లి /ఆగస్టు.16/ అక్షరం న్యూస్:** పీవీకే 5 గని మేనేజర్ గా నూతన భాధ్యతలు స్వీకరించిన శ్యామ్ ప్రసాద్ ను ఐఎన్టీయుసి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఆధ్వర్యంలో సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, క్యాంటీన్ మరియు టెంపుల్ కమిటీ నాయకులు అదేవిదంగా బ్రాంచ్ కమిటీ నాయకులు కొత్త మేనేజర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ పరిచయ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టి యుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరయ్యారు. ఈ సందర్బంగా ఐఎన్టీ యు సి నాయకులను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడుతూ పీవీకే 5మైన్ చాలా పెద్ద మైన్, ఈ మైన్ లో వున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకొని ,రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని, కార్మికుల అభ్యున్నతి విషయంలో అధిక ప్రాధాన్యతనిస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఇందుకు ఐ ఎన్టీయుసి యూనియన్ నాయకులు, కమిటీ సభ్యుల పూర్తి సహకారం కావాలని కోరారు. వైస్ ప్రెసిడెంట్ రజాక్ మాట్లాడుతూ నూతన బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ రక్షణతో కూడిన ఉత్పత్తి తో పాటు, ప్రతి అంశంలో పూర్తి సహకారం అందిస్తామని, కార్మిక సమస్యలు మా యూనియన్ నుండి మీ వద్దకు తీసుకువస్తే వాటిని త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు చిలక రాజయ్య పిట్ సెక్రటరీ, బ్రాంచ్ సెక్రటరీ బి. సైమన్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గోల్కొండ నవీన్, బాలు ఏరియా బ్రాంచ్ నాయకులు సకినరసమ్మయ్య చిరంజీవి, కనకారావు , డేవిడ్,సేఫ్టీ, మైన్స్ కమిటీ సభ్యులు బండి సాయిప్రసాద్, కొమ్ము సాంబయ్య, శివ కృష్ణ, వై శంకర్, బోడ సక్రు, బీ బాలేరు,ఘన్ శ్యామ్, సీతారాం, ఎం ఏ సవీర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు వల్లలా సాంబమూర్తి, విజయ్ కుమార్, మోహన్, నల్లి శ్రీనివాస్, రమేష్, వెంకటేశ్వర్లు ,రామస్వామి, వీరాస్వామి, వేణుగోపాల్, రాజకుమార్, సందీప్, కృష్ణ, మధుసూదన్, జె. రవి, గట్టు శ్రీనివాస్, రామ్మోహన్ రావు, వీరన్న, సుమిత్ర, వెంకట్, గంగరాజు, ప్రభాకర్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# "నా...జీవితం ప్రజా సేవకే అంకితం"

**- కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు, జిల్లా రైతాంగానికి ఎల్లప్పుడూ అందుబాటులో వుంటా**
**- జిల్లా మంత్రులకు జీవితాంతం రుణపడి ఉంటా మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్: కొత్వాల**
**- కొత్వాలకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ**




**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /ఆగస్టు.16/ అక్షరం న్యూస్:** మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల జన్మదినం సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జీవితాంతం ప్రజాసేవలో వుంటానని, తనను ఇంతలా ఆదరిస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలకు, జిల్లా రైతాంగానికి ఎల్లప్పుడూ అందుబాటులో వుంటానని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ ప్రాంతాలకు చెందిన వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం నేతలు కార్యకర్తలు, రైతులు, మహిళలు, ప్రజలు పాల్గొని కొత్వాల ను శాలువా, బొకేలతో, పూలదండలతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో, కాంగ్రెస్ పార్టీలో వుంటూ ప్రజాసేవ చేస్తున్నానని, దానికి నియోజకవర్గంలోని ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. గత 18 సంవత్సరాలుగా మూడు సార్లు పాల్వంచ సహకార సంఘం అధ్యక్షుడిగా, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ గా, ఇప్పుడు ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ గా, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా పదవుల్లో వున్నారన్నారు. కోత్వాలను తనను ఆదరిస్తున్న జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మల్లు భట్టి విక్రమార్క లకు జీవితాంతం రుణపడి వుంటానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పి చైర్మన్ లు కంచెర్ల చంద్రశేఖర్, బరిపటి వాసుదేవరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, డిసిసిబి మేనేజర్ స్వప్న, ఫైర్ ఆఫీసర్ క్రాంతి, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నూకల రంగారావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, అయిత గంగాధర్, ఆళ్ల మురళి, %ూ% జలీల్, డాక్టర్ శంకర్ నాయక్, బద్ది కిషోర్, భూక్యా రాంబాబు, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వర్లు, కొదుమూరి శ్రీనివాసరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై. శ్రీనివాసరెడ్డి, ఎస్వీఆర్కే ఆచార్యులు, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, కాపర్తి వెంకటాచారి, సొసైటీ డైరెక్టర్లు చౌగాని పాపారావు, సామా జనార్ధన్ రెడ్డి, బాలూ నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, తుమ్మల శివారెడ్డి, శ్రీలత రెడ్డి, అరుణా రెడ్డి, కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, పాబోలు నాగేశ్వరరావు, చిన్న పండు, ఉండేటి శాంతివర్ధన్, తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి చారుగుండ్ల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు, రాసూరి శ్రీనివాస్, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీస్ సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, పాశం రవిబాబు,జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు, కేటిపిఎస్ 5,6 దశల రీజనల్ అధ్యక్ష,కార్యదర్శులు కురిమెళ్ళ రవికుమార్ ఎండి సుభాని, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సొసైటీ అధ్యక్షులు ధర్మరాజులు నాగేశ్వరరావు, రీజనల్ ట్రెజరర్ పప్పు విజయ శంకర్, కేటిపిఎస్ 7 వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు తోట కోటేశ్వరరావు, ముత్యాల రాంబాబు, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలువ రవికుమార్ యాదవ్, బిటిపిఎస్ రీజనల్ అధ్యక్షులు ఎస్.కె. సాదిక్ పాషా, వైటీపీఎస్ రిజనల్ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్, ఎం.డి.అమీన్ ,కొమర్రాజు విజయ్, హెచ్.మధు, గండు భరత్, భార్గవ్, మాలోత్ కోటి నాయక్, శనగ రామచందర్, మస్నా శ్రీనివాస్, వసుమల్ల సుందర్ రావు, ఎస్.కె. చాంద్ పాషా, శేషగిరి, శ్రీపాద సత్యనారాయణ, రోశయ్య చౌదరి, ఎస్.కె. గౌస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన శ్రీ ఆదివారహ స్వామి జయంతి ఉత్సవాలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఆగస్టు 16 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి జయంతి ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారి వద్ద నిత్యాభిషేకం గోపూజ తీర్థ ప్రసాద గోష్టి అలాగే భూ సమస్యల నివారణకై సర్వ కార్యసిద్ధి కొరకై ఆది వరహా హవన తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు భారీ ఎత్తున హాజరయ్యారు. ఆది వరహాస్వామి ప్రధాన ఆచార్యులు వరప్రసాద్ ఆధ్వర్యంలో రామానుజం తదితరులు పూజలను నిర్వహించి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు. అలాగే స్వామి వారి వద్ద ఉదయం నుండి భక్తులు, భారీ కరీంనగర్ పెద్దపల్లి మంథని గోదావరిఖని తోపాటు పారిశ్రామిక ప్రాంతమైన దూర ప్రాంతాల నుండి భారీ ఎత్తున హాజరయ్యారు. పూజలను నిర్వహించారు. అలాగే ఆలయ కార్యనిర్వహణాధికారి ఈ కాంత రెడ్డి పూర్తి ఏర్పాట్లను చేశారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మాదాసు రవీందర్ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609